# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 1, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



2లో...



2 లో..

## విజృంభిస్తున్న విష జ్వరాలు

### మంచం పట్టిన రోగులు

**కరువైన శుభ్రత, ఈగలు, దోమలు స్వైరవిహారం**

**డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో రోగులు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వర్షాలు కురుస్తుండటంతో ఈగలు, దోమలు విజృంభించడంతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలతో రోగులు మంచాలకే పరిమితం అవుతున్నారు. ఏ ఇంట్లో చూసిన వైరల్ ఫీవర్ లేదా దగ్గు, జలుబుతో ఉన్నవాళ్లు కనిపిస్తున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పు కారణంగానే ప్రజలు అనారోగ్యం బారీన పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. సీజనల్ వ్యాధులు రావడం సాధారణమే అయినా.. ఈ సారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు జ్వరాల బారీన పడటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రతిరోజు ఆసుపత్రులకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లేదారిలో ఎక్కువగా వైరల్ ఫీవర్ లక్షణాలతో ఉన్నవారే అధికంగా ఉన్నా, వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ఇండ్లలోకి ప్రవేశిస్తున్నాయని, దోమ కాటు వల్ల సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.



## ప్రగతి పథంలో రామగుండం

### నేడు గోదావరిఖనికి మంత్రి కేటిఆర్ రాక

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నియోజక వర్గంలో వంద కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనుల పైలాన్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటి రామారావు గోదావరిఖనికి వస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన దశాబ్ది ప్రగతి సభలో మంత్రి పాల్గొని ప్రసంగిస్తారు.



2లో...






## ఎన్నికల నియమావళికి లోబడి అధికారులు పనిచేయాలి



### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఎన్నికల అధికారి

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శనివారం రోజున సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ టీంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.




# విజృంభిస్తున్న విష జ్వరాలు

**మొదటి పేజి తురువాయి..**

దోమకాటు కారణంగానే వైరల్ ఫీవర్లు వేగంగా వ్యాప్తిస్తున్నట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. జగిత్యాల జిల్లాలో ప్రతి 10 మందిలో ఒకరు జ్వరంతో బాధపడుతున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయని పేర్కొంటున్నారు. వైరల్ ఫీవర్ ఓపిలు రాష్ట్రంలో భారీగా పెరిగినట్లు చెప్పింది. డెంగీ, మలేరియా లక్షణాలు ఉన్న వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నారు. డెంగీ మలేరియా లక్షణాలతో ఆసుపత్రులను వస్తున్న వాళ్లు ఎక్కువగానే ఉన్నా, ఎవరిలోనూ ప్రమాదకర స్థాయిలో లేవని వైద్యారోగ్య శాఖ అధికారులు చెపుతున్నారు. టైఫాయిడ్ కూడా ఎక్కువమందిలో కనిపిస్తోందని వారికి కూడా మెరుగైన చికిత్స అందించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. ప్రైవేట్ ఆసుపత్రులు భారీగా ఫీజులు వసూలు చేయవద్దని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. గ్రామీణ ప్రాంతాల్లో వైరల్ ఫీవర్లు పెరుగుతున్న నేపథ్యంలో ఎఎన్ఎంలను అప్రమత్తం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని వైద్యారోగ్య శాఖ ఆదేశించింది. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలతో పాటు, గ్రామాలలో విషజ్వరాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రోగులు వారాల తరబడి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు చికిత్సలు పొందుతున్నారు.

**డబ్బులు దండుకుంటున్న వైద్యులు....** వాతావరణంలో మార్పులు వర్షాలతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాలు రావడంతో కొందరు రోగులు ప్రైవేట్ ఆసుపత్రులు చికిత్సలపై సంప్రదించగా వారాల తరబడి ఆసుపత్రిలో ఉంచుకుంటూ ఐసి సెంటర్లో చికిత్సలంటూ రోజుల తరబడి ఉంచుతూ రోగుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు చేస్తున్నట్లు సమాచారం.

**అపరిశుభ్రంగా పట్టణాలు,గ్రామాలు....** జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాలు గ్రామాలలో శుభ్రత పాటించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. గత కొంత కాలం నుండి ప్రతిరోజు వర్షాలు, వాతావరణంలో మార్పుల చేత రోడ్లపై మురికి, కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో మున్సిపల్ సిబ్బందితో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది కొన్ని కొన్ని ప్రాంతాలలో సక్రమంగా శుభ్రం చేయడం లేదని దీంతోనే ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో దుర్వాసన కారణంగానే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, విషజ్వరాలు, విజృంభించడంతో రోగులు, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని రోగులు, అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.



**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**నీరు నిలువ లేకుండా చూసుకోవాలి**
**డాక్టర్ పుప్పాల శ్రీధర్,జగిత్యాల జిల్లా వైద్యాధికారి**

జగిత్యాల జిల్లాలో గత కొంతకాలంగా వాతావరణంలో మార్పులు వర్షాల కారణంగా జిల్లాలోని అనేక ప్రాంతాలలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్‌తో పాటు అనేక విష జ్వరాలు వస్తున్నాయని జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువగానే వస్తున్నాయని జిల్లాలో పిఎసి సెంటర్లలో జ్వరాలకు సంబంధించిన అన్ని రకాల మందులు సిద్దంగా ఉన్నాయని పేర్కొన్నారు. అంతే కాకుండా నేషనల్ క్వాలిటీ మందుల కొరత లేకుండా రోగులకు చికిత్సలు అందజేస్తున్నామన్నారు. గతంలో కంటే నేడు బడ్జెట్ పెరగడంతో అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు ఎక్కువగానే ఆసుపత్రిలో ఉన్నాయని దీంతో ప్రతి ఒక్క రోగికి చికిత్సలు చేస్తున్నామన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌తో పాటు విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే చిన్నలు, పెద్దలు వర్షాలలో మానకుండా ఉండాలని వారు నివసించే ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఇంటిలో దోమల నివారణకై దోమతెరలు ఆల్ అవుట్ లాంటి వాటిని ఉపయోగించి దోమలు ఇండ్లలోకి రాకుండా చూసుకోవాలని అంతేకాకుండా కాచిగూడ పోసిన నీరునే త్రాగాలని వేడిగా ఉన్నప్పుడే భోజనం చేయాలని ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా చూడాలని పలు జాగ్రత్తలు పాటిస్తే విషజ్వరాలు సంక్రమించవని పేర్కొన్నారు. జలుబు, దగ్గు, జ్వరం వచ్చిన వారు చిన్నలకు పెద్దలకు దూరంగా ఉండాలని ముందు జాగ్రత్తగా వైద్యుల సూచనల మేరకే మందులు వాడాలని పేర్కొన్నారు.



# ప్రగతి పథంలో రామగుండం

**మొదటి పేజి తురువాయి..**



రామగుండం నియోజక వర్గంలో ఇండస్ట్రీయల్ పార్కు, కుర్జు కమ్మి భూములకు పట్టాలు, గృహలక్ష్మి, దళిత బంధు, మైనారిటీ బంధు ప్రొసిడింగ్స్‌ను, 76, 58, 59 జీవోల పట్టాల పంపిణీ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దాదాపు 30వేల మంది ప్రజలను సమీకరించి భారీ ఎత్తున బహిరంగ సభను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహిస్తున్నారు. ఈ సభకు రామగుండం నగర పాలక సంస్థకు టియుఎఫ్ఐడిసి ద్వారా మంజూరైన వంద కోట్ల నిధులలో మొదటి విడతగా 50 కోట్లు, రెండవ విడత 50కోట్ల పనులకు సంబంధించి గోదావరిఖని స్టేడియంలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటి రామారావు శిలాఫలకం ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర్ విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. గోదావరిఖని ప్రాంతంలో జరిగే ఈ సభ సందర్భంగా బి పవర్ హౌస్ కాలనీ నుంచి ఎన్టీపీసీ, ఎఫ్‌సిఐ రోడ్డు, శారదానగర్, రామగుండం మున్సిపల్ కార్యాలయం నుంచి పెద్ద



ఎత్తున స్వాగత తోరణాలు, పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. రామగుండం మున్సిపల్ ఏరియాలోని బి పవర్ హౌస్ నుంచి స్టేడియం వరకు గులాబీ రంగు జెండాలతో పట్టణమంతా అలంకరించారు. ఎటూ చూసిన సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ ఫొటోలతో ఎమ్మెల్యే చందర్ నిలువెత్తు కటౌట్లతో అలంకరించారు. ఎన్నికల ప్రకటనలో త్వరలో వెలువడనున్న దృష్ట్యా కారు గుర్తు ఎటూ చూసినా కనిపించేలా ఫ్లెక్సీలతో నింపి వేశారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి కెటిఆర్‌తోపాటు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, మండలి సభ్యుడు, ప్రభుత్వ విప్ పి.భాను ప్రసాద రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి కార్మిక సంఘం టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలను ఆహ్వానించి, బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత వారం రోజుల నుంచి సన్నాహాలు చేస్తున్నారు. వ్యూహాత్మకంగా మూడు రోజుల నుంచి జన సమీకరణకు గ్రామ గ్రామాన తిరగడంతోపాటు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో ఉన్న గులాబీ దండును తరలించేందుకు ప్రత్యేకంగా సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల ముందు నిర్వహించే సభగా భావించి, భారీ ఎత్తు నిర్వహించేందుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, సభను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టారు.



# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- 30 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ**
**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం అంబేద్కర్ స్టేడియంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దివ్యాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్, అలీం కో సహకారంతో నిర్వహించిన దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ఒక్కొక్కటి 42వేల విలువగల 30 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దివ్యాంగులకు రూ.4వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగులకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, నగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, కమల మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, జడ్పి కో ఆప్షన్ మెంబర్ సాబీర్, చల్ల హరి శంకర్, సిడిపిఓ ఉమారాణి, అలీం కో ఇంచార్జ్ ప్రశాంత్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి లోబడి సిబ్బంది పనిచేయాలి

**మొదటి పేజి తురువాయి..**

శనివారం రోజున సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ టీంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ప్రశాంతంగా ఎలాంటి సమస్యలకు తవులేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ప్రవర్తన నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టె విధంగా విధులు చేపట్టరాదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, ఆయా సంబంధిత టీంలు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులపై ప్రతి ఒక్కరు అవగాహన ప్రతి అంశం తెలిసి ఉండాలని అన్నారు. సకాలంలో నివేదికలు సమర్పించాలని సూచించారు. భారతీయ పౌరులెవరైనా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 1950 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయవచ్చుని అట్టి సమ్మతమైన ఫిర్యాదును పరిష్కరించవలసి ఉంటుందని తెలిపారు. అనాధికారికంగా డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తున్నట్లుయితే వాటిని పట్టుకొని నిబంధనల మేరకు చర్యలకు ప్రతిపాదించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమిష్టి కృషితో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలని అన్నారు. అంతకుముందు కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ సోషల్‌మీడియాలో వచ్చే అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకూడదని సూచించారు. ఎన్నికల సందర్భంలో అనాధికారికంగా రవాణా జరుగుతున్న డబ్బు, ఇతరాత్ర సరుకులు, వస్తువులు వంటి వాటిని సీజ్ చేయడం జరుగుతుందని, అట్టి వాటిని సాక్ష్యాధారాలతో నిరూపించిన పక్షంలో సదరు వాటిని రిలీజింగ్ కమిటీ మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పవ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, మాస్టర్ ట్రైనర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# భర్త ఇంటి ముందు భార్య, కూతురు నిరసన..

వీణవంక, ప్రభాత వార్త:



భర్త ఇంట్లో ఉండవద్దని ఇంటి తాళం వేయడంతో ఇంటి ముందు భార్య, కూతురు నిరసనకు దిగిన సంఘటన మండలంలోని బేతిగల్ గ్రామంలో జరిగింది. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఆర్టీసి కండక్టర్ కంబాల కుమారస్వామితో శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన పద్మతో క్రితం వివాహం జరిగింది. అనోన్యంగా జరిగిన కాపురంలో వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. నా భర్త గత 16 నెలల నుండి వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని ఏమిటని ప్రశ్నిస్తే గొడవకు దిగి నన్ను నా కూతురిని వేధింపులకు గురి చేస్తున్నాడని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. భర్త కుమారస్వామిలో ఎలాంటి మార్పు రాక పోవడంతో మా తల్లి గారింటికి వెళ్ళడం జరిగిందని అన్నారు. మే నెల నుండి నా భర్త హుజురాబాద్ లో అద్దె ఇంట్లో ఉంటున్నాడని తెలుసుకుని, తల్లి గారి ఇంటి నుండి బేతిగల్ ఇంట్లో రావడం జరిగిందని, ఈ విషయం తెలుసుకున్న భర్త ఇంటికి వచ్చి ఇంట్లో ఉండవద్దని తాళం వేసుకుని వెళ్ళడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా ఇంటి ముందు ఆవరణలో పడుకోవడంతో పాటు హోటల్ నుండి అన్నం తెప్పించుకుని భుజిస్తున్నామని అన్నారు. 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించగా, పోలీస్ స్టేషన్‌కు రావాలని పోలీసులు తెలుపగా, ఎస్ఐ ఆసిఫ్ కోర్టు ద్వారా పరిష్కరించుకుని ఆదేశించినట్లు ఆమె తెలిపింది. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు, గ్రామస్తులు నాకు, నా బిడ్డకు న్యాయం చేయాలని కోరింది.




## యువకుని ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వ్యక్తిగత కారణాలతో యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన రామగుండం కార్పొరేషన్ పరిధి 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో జరిగింది. జిడికె టూటౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం దాడి శ్రీనివాస్ సింగరేణి కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ కుమారుడు దాడి సాయి ప్రణీత్ (24) అల్లూరులో ఒక ఇల్లు కిరాయికి తీసుకొని, మేకల విక్రయం వ్యాపారం చేస్తున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయి ప్రణీత్ మృతిపై అనుమానం ఉందని తండ్రి దాడి శ్రీనివాస్ ఇచ్చిఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## ఆవేశంలో కేసుల పాలుకావోద్దు

**-వ్యక్తి పై దాడి కేసులో ముగ్గురి అరెస్ట్**

**-ఎస్సై అంజనేయులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆవేశంలో దాడులకు పాల్పడి కేసుల పాలు కావోద్దనీ ఎస్సై అంజనేయులు సూచించారు. శనివారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొలనూర్ గ్రామానికి చెందిన మెర్గు ప్రసాద్ అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన అశోక్,మెర్గు బుచ్చిరాజం, మెర్గు తిరుపతిలను అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలించినట్లు అన్నారు. గత రాఖీ పండుగకు ముందుకు మెర్గు ప్రసాద్‌తో మెర్గు అశోక్‌కు మధ్య గొడవ జరిగిన సమయంలో ఆశోక్‌ను ప్రసాద్ గాయపరిచినట్లు తెలిపారు. దానిని దృష్టిలో పెట్టుకోని ప్రసాద్‌ను చంపాలనే కక్ష్యతోనే ఈ నెల 27న అశోక్‌తో పాటు తండ్రి బుచ్చిరాజం, తిరుపతిలో కలిసి రాత్రి పూట పథకం ప్రకారమే ప్రసాద్ పై గొడ్డలితో దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయడపడ్డ ప్రసాద్ చనిపోతాడని అనుకోని బాధితుని కుటుంబసభ్యులకు సమాచారం అందించి,ముగ్గురు పారిపోయారని అన్నారు. తిరిగి ఇంటివద్దనే ముగ్గురు ఉన్నారనే సమాచారం మేరకు వారిని పట్టుకోని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కానిస్టేబుళ్లు దండు నరేశ్,జగన్‌లు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గంబీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన రాచర్ల బాలరాజు (54) వ్యక్తి శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి వెళ్లిన తన తండ్రి ఇంటికి తిరిగి రాకపోయి వెళ్లి చూసే సరికి పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కొడుకు శ్రీకాంత్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పులు తీర్చలేక నెల క్రితం హైదరాబాద్ వెళ్లి కట్టెకోత మిషన్‌లో పనిచేస్తూ కాలికి దెబ్బ తగలడంతో ఇంటికి వచ్చినట్లు తెలిపారు. పది లక్షల అప్పు ఉండి ఏలా తీర్చాలని రోజు మనోవేధనకు గురువుతుండేవారని, అట్టి బాధ భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## అధికారుల వైఖరికి నిరసనగా సర్పంచ్ ఆందోళన

**-కమీషన్ ఇస్తేనే బిల్లులు ఇస్తామంటున్న ఎంపీఓ, కార్యదర్శి**

**-ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైటాయింపు**

**-అధికార పార్టీ సర్పంచ్ ఆవేదన**

మానకొండూర్, ప్రభాతవార్త :



అధికార పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్‌కు అధికారులు చుక్కలు చూపిస్తూ గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన బిల్లులను పాస్ చేయమంటే కమీషన్లు ఇస్తేనే అధికారులు బిల్లులు పాస్ చేస్తామంటున్నారని, అప్పుచేసి పనులు చేపడితే చేసిన పనులకు బిల్లులు పాస్ చేయకుండా అధికారులు చుట్టూ తిప్పించుకోవడంతో అధికార పార్టీ సర్పంచ్ విసుగు చెందడంతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట భటాయించి ఆందోళన చేపట్టిన సంఘటన మానకొండూర్ గ్రామ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్ అధికారుల వైఖరికి నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ మానకొండూర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా సుమారు 60నుండి 70లక్షల రూపాయలతో పనులు చేపట్టి ఏడాది కాలం గడుస్తుంది. ఏడాది కాలం గడిచినప్పటికీ చేపట్టిన పనులు రికార్డు అయినప్పటికీ బిల్లులు పాస్ చేయకుండా మండల అధికారులు ఎంపీఓ రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ నవిత ముగ్గురు కలిసి సర్పంచ్, ఉపసర్పంచ్‌ల యొక్క డిజిటల్ కీ ని దగ్గర పెట్టుకుని బిల్లులు పాస్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతకొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదని, పిజింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వాన్ని బదనం చేస్తున్నారు. ఇటీవల అధికారులను బిల్లులు పాస్ చేయాలని నిలదీయగా ఇటీవలే ఫీజింగ్ ఓపెన్ అయిందని చేసిన పనులకు బిల్లులు పాస్ చేస్తామంటూ గత కొంతకాలంగా తిప్పించుకుంటున్నారని, దీంతో బిల్లులు పాస్ చేస్తారా లేదా అని నిలదీయగా బిల్లులు పాస్ చేస్తే మాకెంత కమీషన్ ఇస్తారంటూ సూటిగా అధికారులు అడుగుతున్నారని ఆరోపించారు. గ్రామంలో చేపట్టిన పనులకు ఎంబి రికార్డులు దగ్గర పెట్టుకొని మండల ఎంపీఓ రాజేశ్వర్‌రావు, కార్యదర్శి శ్రీనివాస్,ఆపరేటర్ నవిత చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీంతో అధికారులపై విసుగుచెంది ఆందోళన చేపట్టానన్నారు. అంతేకాకుండా గ్రామంలో చేపట్టిన పనులవద్దకు పంచాయతీరాజ్‌శాఖ ఏఈ తిరుపతి ఏనాడు వచ్చి చూడలేదని, రికార్డుల ప్రకారం బిల్లులు పాస్ చేయాలని అడుగగా నాతో పాటు పై అధికారులకు కమీషన్ ఇవ్వాలని లేదంటే బిల్లులు పాస్ చేయమని అధికారి తెలపడంతో అధికారుల పనితీరుపై స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఏఈ తిరుపతిని మండలం నుంచి బదిలీ చేశారు. అధికార స్థానంలో వచ్చిర ఏఈ బిల్లులు పాస్ చేయకుండా ఇబ్బందులకు గురుచేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీరాజ్‌శాఖ మండలస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు కమీషన్ ఇస్తేనే బిల్లులు పాస్ చేస్తామని అధికారులు తెలుపుతున్నారని అన్నారు. గ్రామ అభివృద్ధికోసం లక్షలాది రూపాయలు అప్పులుచేసి పనులు చేపడితే బిల్లులు మంజూరు కావాలంటే అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన బిల్లులు పాస్ కావడంలేదని, కమీషన్ ఇచ్చిన వారికే బిల్లులు పాస్ చేస్తామని అధికారులు అంటున్నారని ఆరోపించారు. కమీషన్లకోసం కక్కుర్తిపడే అధికారులపై చర్యలు తీసుకొని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని సర్పంచ్ పృథ్వీరాజ్ డిమాండ్‌చేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచ్ చేపడుతున్న ఆందోళనను విరమింప చేశారు. అధికార పార్టీ సర్పంచ్‌కే అధికారులు ఈవిధంగా చుక్కలు చూపిస్తే మిగితా ప్రజాప్రతినిధుల పరిస్థితి ఏంటిఅని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## హత్య కేసులో ఎ1 నిందితుడి రిమాండ్

**- గల్ఫ్ నుంచి నిందితున్ని రప్పించిన పోలీసులు**

వేములవాడ, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వివాహేతర సంబంధం కారణంగా జరిగిన హత్య కేసులో ఎ1 నిందితుడిని శనివారం పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లిన మల్లేశం తన భార్య పడిగెల నరేష్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు అనుమానం వచ్చి ప్రస్తుతమున్న సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి, హత్యకు గల్ఫ్‌లోనే స్కెచ్ వేశాడని డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో మల్యాలలో సెప్టెంబర్ 13న రాత్రి జరిగిన నరేష్ హత్యకేసులో ప్రధాన నిందితుడైన కొండూరి మల్లేశంను అరెస్ట్ చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలోనే అక్రమ సంబంధం వల్ల గొడవలు జరుగగా, ఓసారి హెచ్చరించినప్పటికీ నరేష్‌లో మార్పు రాకపోయే సరికి ఎలాగైనా హత మార్చాలని ప్లాన్ వేసుకొని, గల్ఫ్ నుంచి చెప్పా పెట్టకుండా వేములవాడకు వచ్చాడని, వేములవాడలోని ఓ ప్రైవేట్ లాడ్జీలో తలదాచుకొని, ఓ ద్విచక్ర వాహనం అద్దెకు తీసుకొని పథకం ప్రకారం 13న రాత్రి మల్యాలకు చేరుకొని నరేష్‌ను హత్య చేశాడని అన్నారు. వెను వెంటనే దుబాయ్‌కు వెళ్లి పోయాడని అన్నారు. ప్రభుత్వ సహకారంతో దుబాయ్‌లో ఉన్న నరేష్‌ను రప్పించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఎవరైనా సరే చట్టం నుంచి తప్పించుకోలేరని, అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ సంబంధాలతో కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు. చట్టం దృష్టిలో తప్పు చేసిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోవడానికి వీలుండదని అన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకున్న ఎవరినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. హత్య కేసును చేధించిన చందుర్తి సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ అశోక్‌లను డీఎస్పీ అభినందించారు.

## సాదాసీదాగా మున్సిపల్ సాధారణ సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఉదయం 10గంటలకు ప్రారంభమైన సమావేశంలో మొదటగా ఎజెండాకు సంబంధించిన అంశాలను కౌన్సెల్ సభ్యులకు వివరించారు. 19లక్షల 80వేల రూపాయలతో మూల వాగులో సద్దుల బతుకమ్మ పండుగకు చేయబోయే ఏర్పాట్లపై చర్చించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకు వచ్చి పట్టణంలో సిసి రోడ్లు, గడప గడపకు మౌళిక వసతులు కల్పించే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన సమావేశంలో ఎజెండాకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష్ కుమార్, ఏఈలు నరసింహ స్వామి, నర్మద, పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# గొప్ప గొప్ప పథకాల ఆవిష్కరణగా తెలంగాణ రాష్ట్రం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



గొప్ప గొప్ప పథకాల ఆవిష్కరణగా తెలంగాణ

రాష్ట్రం దేశంలోనే పేరు గాంచిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో పెన్షన్ లబ్దిదారుల కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌లు పాల్గొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికే వెన్నుముకగా మారిందని వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే గొప్ప స్థానంలో ఉందని విద్యా, వైద్య, ఉపాధి రంగంలో మెరుగైన స్థానాన్ని సంపాదించుకుందని నేడు కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్ భేష్‌గా నడుస్తున్నాయని తెలిపారు. కెసిఆర్ ఆలోచన విధివిధానాలతో తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో నడుస్తుందని ఐటి రంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌నే మరోమారు ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచ్ వనతడుపుల నాగరాజు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎందరికో ఆదర్శం ఈ రచన.. సమాజానికి తనవంతు సహకారం

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని తాం డ్రియాల గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని, భూమి, ఇల్లు లేని ఓ యువతి ఎందరికో ఆదర్శంగా నిలుసు ్తంది. సమాజానికి తనవంతు సహకారం అందిస్తూ అందరి మన్నలు పొందుతుంది యువతి రుద్ర రచన. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం చేస్తూ సమాజానికి ఏదో చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చి సీయం కేసీఆర్‌కు అనాధ పిల్లల చదువుల కోసం రూ. లక్ష, దేవాలయ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందిస్తుంది. నిరుపద ఇంజనీరింగ్ విద్యార్థికి నాలుగు సంవత్సరాలు పరీక్షల ఫీజు రుసుం, లాప్టాప్, రూ. 15వేల విలువ గల ప్రాజెక్ట్ హార్ ్డవేర్ మెటిరియల్స్‌తో రూ.70వేల వరకు సహాయం చేసింది. గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి సదుల రంజిత్‌కు తండ్రి లేక తల్లి చదువించే స్తోమత లేక తన చదువు కోసం సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. సమాజంలో గౌరవంగా బతకాలనే సంకల్పంతో కష్టపడి చదివి తాను సంపాధించిన దానిలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. తాను చదువుకోవడానికి చాలా కష్టాలు పడ్డానని చదువు విలువ తెలిసిన వ్యక్తిగా చదువుకుంటే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. అట్టి యువతి రచనను సర్పంచ్ గడీల గంగాప్రసాద్, స్కూల్ హెడ్ మాస్టర్ స్వామిలు ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో స్కూల్ ఛైర్మెన్ పంజాల ప్రసాద్, కాసారపు శేఖర్, సంజీవ్, రఘుపతిరావు, జనార్ధన్‌రెడ్డి, గంగారావు, రాజేష్, ఉపాధ్యాయులు విజయ్, వెంకటేష్, రాము, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు హోటల్స్‌పై మున్సిపల్ అధికారుల తనిఖీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హోటల్స్, స్వీట్ హోమ్స్, చిప్స్‌షాప్‌లపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తనిఖీలు చేసిన వారిపై జరిమానాలు విధించినట్లు తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న వారిపై సైత ం జరిమానాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనగర్తిలో పౌర హక్కుల దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలోని ఎస్‌సి కమిటి హాల్ లో పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాల్లోని ప్రజలు పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పౌర హక్కులను భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రజలకు తరచు పౌర హక్కులపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి రామస్వామి, చిలుక అంజయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఎంఐఎం గుండాలను కఠినంగా శిక్షించాలి..

**-ఓబిసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కార్యాలయం పై దాడికి పాల్పడిన ఎంఐఎం గుండాలను కఠినంగా శిక్షించాలని ఓబిసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజులక్ష్మన్ డిమాండ్ చేశారు.ఎంపీ కార్యాలయం పై దాడి జరిగిన సందర్భంగా శనివారం మండలంలోని నుస్తులాపూర్ రాజీవన రహదారిపై బిజేపి కార్యకర్తలు ఎంఐయం దిష్టి బొమ్మను దహనం చేశారు.కరీంనగర్‌లో బిజేపి ఎదగకుండా బిఆర్‌ఎస్,ఎంఐయం గుండాలు కలిసి ఆడుతున్న నాటకమే ఈ దాడులకు కారణమని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లోబిజేపీ గెలవకుండా బిఆర్‌ఎస్ ,ఎంఐఎం కలిసి కుట్రులు చేస్తున్నాయని అన్నారు.ఈ కార్యాక్రమంలో ప్రదాన కార్యదిర్శగొట్టు ముక్కల తిరుపతి రెడ్డి,ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి,బిజేవైయం ప్రదాన కార్యదర్శి బొడ్డు అశోక్ పడాల శ్రీనివాస్,గాజుల అజయ్,బుర్ర శ్రీనివాస్,కీసరి సంపత్,తదితరులు పాల్గోన్నారు.

## ఎన్‌టిఆర్ శిష్యుడిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారు

ఖమ్మం,ప్రభాతవార్త

రాముడైనా, కృష్ణుడైనా ఎలా ఉంటాడో తెలియదు. మాకు రాముడైనా, కృష్ణుడైనా నటసార్వభౌమ నందమూరి తారక రామారావేనని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలుగు జాతి కీరినతని నాడు ఎన్‌టిఆర్ దేశానికి చాటితే, తెలంగాణ అస్తిత్వం, పౌరుషాన్ని కేసీఆర్ దేశానికి రుచి చూపించారని అన్నారు. రాజకీయంగా ఎన్‌టిఆర్ సాధించలేకపోయిన హ్యాట్రిక్‌ను సిఎం కేసీఆర్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కేటీఆర్ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లతో కలిసి పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నాలుగు చోట్ల జరిగిన సభల్లో కాంగ్రెస్ టార్గెట్‌గా కేసీఆర్ నిప్పులు చెరిగారు.




## బహిరంగ సభను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



అక్టోబర్ 3న నిజామాబాద్ జిల్లాకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ, సూర్యాపేట్ మాజీ ఎమె ్మల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు, చాడ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. స్థానిక కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పల్లె పల్లెకు బూత్ స్థాయిలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ మోదీ చేస్తున్న అభివృద్ధి పథకాలపై వివరిస్తూ ఇందూర్‌లో జరిగే బహిరంగ సభకు ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, యాదగిరి బాబు, కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు తిరుమల వాసు, కలాల సాయిచందు, తుక్కారాంగౌడ్, పంచరి విజయ్, రాజ్‌కుమార్, బీజేపీ, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ -వేస్ట్ టూ వండర్

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా వేస్ట్ టూ వండర్ అని పనికిరాని వస్తువుల నుంచి వచ్చే వస్తువులను తయారు చేసిన విద్యార్థులకు మున్సిపల్ ఛైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ బహుమతులు అందజేశారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు వేస్ట్ టూ వండర్‌లో భాగంగా ఆకర్షనీయమైన వస్తువులను తయారు చేయగా, వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ఆయాల దీక్షకు వైఎస్సార్‌టీపీ మద్దతు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమీపంలో అంగన్‌వాడీలు, ఆయాలు చేస్తున్న దీక్షకు జగిత్యాల జిల్లా వైఎస్సార్ టీపీ అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా ్డుతూ అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న దీక్ష మద్దతు తెలుపుతున్నామని, అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ నెరవేర్చాలన్నారు. అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశావర్కర్లు గతంలోకి వెళ్తే ఈజీఎస్ వర్కర్లు పంచాయితీ సెక్రటరీలు ఇలా చెప్పుకుంటే పోతే అన్ని రకాల ఉద్యోగులకు కూడా ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ మారితేనే సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సంఘ అధ్యక్షుడు పొన్నం తిరుపతిగౌడ్, బహుజన బలం రాష్ట్ర అధ్యక్షుడు లింగంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొండంత భరోసా కెసిఆర్
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ,అర్బన్,రూరల్,భీర్‌పూర్,సారంగాపూర్,మండలాలకు చెందిన 236 మందికి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.69 లక్షల విలువగల సిఎం సహాయనిధి చెక్కులను జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,రాష్ట్ర టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్,సుడా చైర్మన్,కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణరావు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గంలో రూ.10 కోట్ల విలువ గల సిఎం సహాయనిధి చెక్కులను అందజేశామని అన్నారు.శనివారం దాదాపు కోటి రూపాయల చెక్కులను పట్టణంలో,రాయికల్‌లో ఇస్తున్నామని అన్నారు. సిఎం సహాయనిధి పేదల పాలిట వరమని,మెడికల్ హబ్‌గా జగిత్యాల మారిందని, ఉమ్మడి రాష్ట్రంలో సిఎం సహాయనిధి నిధులు ఆంధ్రాకే పరిమితమయ్యాయని,రాష్ట్రంలో 1 లక్ష 8 వేల మంది రైతులు మరణిస్తే రైతుభీమా వర్తింపు అయిందన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్‌కి దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్య,వైద్యం,వ్యవసాయం విద్యుత్ ఐటి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆరోగ్య శ్రీలో అదనంగా కొన్ని వ్యాధులను చేర్చడం వల్ల పేదలకు ఉపయోగంగా మారిందని,ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అనే ప్రతి పక్ష మాటలు పచ్చి అబద్దాలు అని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.4 కోట్లతో తెలంగాణ డయాగ్నోస్టిక్ ఏర్పాటు ద్వారా 134 రకాల వ్యాధులకి ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామని అన్నారు.జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో 1 కోటి 80 లక్షలతో సిటి స్కాన్ ఏర్పాటు చేశామని అన్నారు.గత నాయకులు ఎందుకు వైద్యంపై ఆలోచన చేయలేదని ప్రశ్నించారు.రేడియాలజి ల్యాబ్ సైతం అందుబాటులో ఉందని అన్నారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 100 పడకల ఆసుపత్రి ఉంటే నేడు 330 పడకల ఆసుపత్రిగా మారిందని,మొత్తంగా 650 పడకలు రానున్నాయని అన్నారు.కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు భరోసానిస్తున్నాయని అన్నారు.గతంలో వ్యక్తి చనిపోతే స్నానం కోసం విద్యుత్ అధికారికి ఫోన్‌చేసి పరిస్థితి ప్రజలకు ఇంకా గుర్తు ఉందని అన్నారు.ముఖ్యమంత్రిగా కెసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని చెప్పారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు, సీనియర్ నాయకులు దావా సురేష్,జెడ్పిటిసిలు మనోహర్‌రెడ్డి, మహేష్,మండల పార్టీ అధ్యక్షులు రమేష్,బాల ముకుందం,జిల్లారైతుబంధు సమితి అధ్యక్షులు కోలుముల రమణ,ప్యాక్స్ చైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి,సందీప్‌రావు,మల్లారెడ్డి,నరసింహారెడ్డి,వైస్ ఎంపిపి సురేంధర్,మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,కౌన్సిలర్‌లు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఉపసర్పంచ్‌లు,బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృత సమావేశం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి వివరిస్తూ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను అందరికీ తెలియపరచాలని అన్నారు.మంత్రి కెటిఆర్ 3వ తారీఖున ధర్మపురికి వస్తున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని, మళ్లీ అత్యధిక భారీ మెజార్టీతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని కార్యకర్త లకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ కన్వీనర్ చింతల తిరుపతి,ఎస్సీ సెల్ కన్వీ నర్ చొప్పదండి బుచ్చి లింగయ్య,మైనార్టీ సెల్ కన్వీనర్ ఎండి సలీం,యువత కన్వీనర్ రామగిరి మల్లేశం,సోషల్‌మీడియా కన్వీనర్ ఎండి రియాజ్,దుర్గం తిరుపతి,కోడి గంగయ్య, రాజేశ్వర్‌రెడ్డి,మ్యాకల రాజేశం,పడిదం వెంకటేష్, గ్రామశాఖల అధ్యక్షులు వనం రమణ, మ్యాకల అంజయ్య,అరికెళ్లా మహేంధర్, అన్నమనేని శ్రీపతిరావు,మామిడిపెల్లి రామయ్య, కొమ్మ సంజీవ్,గంధం తిరుపతి,మహిళ



ఆర్గనైజర్స్ మౌనిక,పవిత్ర,పద్మ,మంగవాణి దుష్యంత రాణి,అన్నిఅనుబంధ సంఘాల కో ఆర్డినేటర్స్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పొర్లుదండాలతో అంగన్వాడీల ఆయాల నిరసన సమ్మె

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంగన్వాడీ టీచర్స్,హెల్పర్లులు ఎండపల్లి తహాశీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె శనివారానికి 20 రోజులుకు చేరుకుంది.రోజుకొక వినూత్న రీతిలో నిరసన చేపడుతున్న వీరు శనివారం పొర్లుదండాల కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ న్యాయమైన డిమాండ్లైన పనికి తగిన కనీస వేతనం 26వేలు,రిటైర్మెంట్ అయిన టీచర్ల,ఆయాలకు రూ.10 లక్షలు,5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే పనిభారం తగ్గించాలని వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించాలని కోరారు.అదే విధంగా అంగన్వాడీ టీచర్స్,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు నినాదాలతో నిరసన తెలిపారు.

## ఈనెల 3న మంత్రి కెటిఆర్ జగిత్యాలకు రాక

- పనులు వేగవంతం చేయాలి
- ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉండాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లాలో ప్రారంభించనున్న పలు ప్రారంభోత్స వాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని,ప్రారంభోత్స వాలకు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.ఈనెల 3న జిల్లాలో రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాలోని జగిత్యాల,ధర్మపురిలలో ప్రారంభించుకోనున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం రోజున జగిత్యాలలోని హెలిప్యాడ్,జిల్లా పోలీస్ కార్యాలయం,నూకపల్లిలోని 2బిఎచ్‌కెలు,సమీకృత వెజ్,నాన్‌వెజ్ పనులను ఎస్పీ,అదనపు కలెక్టర్లతో కలిసి పరిశీలించారు.పనులను వేగవంతం చేయాలని,ఇంచార్జీ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవో నరసింహమూర్తి,సంబంధిత ఇంజనీర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## భక్తి శ్రద్దలతో వినాయకుని నిమజ్జనం


జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం లక్ష్మిపూర్ గ్రామంలో శనివారం రెడ్డి యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాథుని గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించిన రెడ్డి యూత్ సభ్యులు ఆనందోత్స వంతో నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రెడ్డి యూత్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గాలివానకు నేలవాలిన వరిపైరు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలో రెండు రోజులుగా కురిసిన గాలివాన భీభత్సానికి వరిపంట,కూరగాయ తోటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గురు,శుక్రవారాల్లో గాలి వానకు కొడిమ్యాల, రామకృష్ణపూర్,చెప్యాల,నల్లగొండ,తిప్పయ్యపెల్లి,తదితర గ్రామాల్లో వరి కంకులు ఈనిన పంట నేల వాలిపోయి తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.గింజలు పాలు పోసుకోకముందు నేల వాలడంతో నీటిలో మురిగిపోయే ప్రమాదం ఆవేదన చెందుతున్నారు.ఇంకనైనా ప్రకృతి సహకరించి వర్షాలు తగుముఖం పడితే తప్ప పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు.

## మట్టి వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్సీరమణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ మట్టి వినాయకుని దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,వారి తనయుడు ఎల్.కార్తికేయ.వెంట ప్యాక్స్ చైర్మన్ జోగినిపెల్లి సందీప్‌రావు,బిఆర్ఎస్ నాయకులు కటుకం రవి,బుర్ర శ్రీధర్‌గౌడ్,పులి మల్లేశంగౌడ్,భోగ అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 46వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుమాండ్ల సూర్యప్రకాష్ ఇటీవల గుండెపోటుతో మరణించగా శనివారం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ-సంధ్య,వారి తనయుడు ఎల్.కార్తికేయ.వెంట వనమాల నిరంజన్,పులి మల్లేశం,తదితరులు ఉన్నారు.

# అధికారుల అలసత్వమే..అధిక వసూళ్ళకు అస్కారమా...?

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మీ సేవా కేంద్రాల్లో జరుగుతున్న ఆధిక వసూళ్ళకు స్థానిక అధికారుల అలసత్వమే కారణమని మెట్‌పల్లి డివిజన్‌లో జోరుగా చర్చ జరుగుతుంది. కొన్ని మీ సేవా కేంద్రాల్లో నిర్వహకులు బహిరంగగానే అధికారులకు అప్పుడప్పుడు ముడు పులు అప్పచెబుతున్నామని చెబు తుండడం విశేషం. కాగా రెవెన్యూ పరిధిలో ఉండే మీ సేవా కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరి స్తున్నట్లు తెలుస్తోంది. మీ సేవ కేంద్రాల్లో అందిస్తు న్నపరిశీలించడంతో పాటు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒక్కో దరఖాస్తుకు ఎంతవసూలు చేస్తున్నారాన్న విషయంపై అధికారులకు సరైన అవగాహన లేకుండా ఉండడమే ఇందుకు నిదర్శనం. మీ సేవా కేంద్రాల్లో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికి దానిపై స్థానిక అధికారులు ఏ విధంగానూ స్పందించకపోవడం పలువివమర్శలకు తావిస్తోంది. మీ సేవా కేంద్రం నిర్వహకులు బహిరంగంగానే చెబుతున్నప్పటికి అధికారులు స్పందించకపోవడం పట్ల అంతర్యం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరి.

# ఓటు హక్కు దేశానికే దిక్సూచి

**-అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి**

**-బిజెపిపార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్**



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
ఓటు హక్కు దేశానికే దిక్సూచి అని అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని బిజెపిపార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్‌లో జరుగుతున్న ఓటర్ లిస్ట్ సవరణ కొత్త ఓటర్ లిస్ట్ గురించి స్పందిస్తూ అవినీతి తప్పుల తడకగా మారిన ఓటర్ లిస్ట్ గురించి ఆవేదనగా ఉందనా న్నరు. ఓటర్ లిస్ట్ తప్పుల తడక తారా స్థాయికి చేరుకుందని నిజంగా ఎంత హీనంగా తయారైందంటే పాత ఓటర్ లిస్ట్‌లో కంటే చాలా ఆధ్వానంగా తప్పులు దొర్లాయని మృతి చెందిన వారి ఓట్లు తీసేయడం లేదని అలాగేకొత్త చేర్చిన వారి పేర్లు మళ్ళీ మళ్ళీ రెండు సార్లు వస్తున్నాయన్నారు. అలాగే చాలా ప్రజలవి ఓట్లు గల్లంతయ్యాయని ఇదంతా అధికారుల దృష్టిలో ఉంచుకుని చేస్తున్న పనిలా అనిపిస్తుందన్నారు. అధికారపార్టీకి కొమ్ముకాస్తూ చేస్తున్న పనులు కనిపిస్తుందని ఇలా జరిగితే ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుందన్నారు. ప్రజలు అధికారుల మీద ఎంతో నమ్మకంతో ఉంటారాని అధికారుల ప్రమేయం లేకుండా ఓట్లు ఎలా మాయమైపోతాయని ప్రశ్నించారు. ఉదాహరణకు యుయుఎల్ 1822345 నెంబర్ గల ఓటు ఎలా మాయమైపోతుందో చెప్పాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఇన్ని రోజులుగా సర్వే చేస్తూ బిఎల్‌ఓలు చేస్తున్న పనులు ఇవేనా..అని అవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై ఆర్డీఒ, తహసీల్దార్‌లతో చర్చించినట్లు తెలిపారు.

# స్పోర్ట్స్ క్లబ్ భవన నిర్మాణానినికి మరో మారు ప్రొసిడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :
మండలంలోని రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలు రూ.10లక్షల నిధులు గతంలో మంజూరు చేసి అందివ్వగా భవన నిర్మాణానికి స్లాబ్ పడి బిల్డింగ్ పనులు జరుగుతున్న తరుణంలో భవన నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లను గత సమావేశంలో యూత్ సభ్యులు కోరగా...శనివారం మరో మూడు లక్షల ప్రొసిడింగ్ కాపీని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌లు యూత్ సభ్యులకు అందజేశారు. కాగా యూత్ సభ్యులు, విడిసి సభ్యులు గ్రామ ప్రజల కోరిక మేరకు మరోమారు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ శ్రమదానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
శాతవాహన యూనివర్సిటి ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.శ్రీవాణి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్చతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్చత హి సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న కళాశాల ప్రోగ్రాం ఆధికారి కె.వెంకయ్యను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. కాగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌తో పాటు విద్యార్థులు, కళాశాల సిబ్బంది, వాలంటీర్ల సహకారంతో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నట్లు ప్రోగ్రాం అధికారి వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, భోదనేతర సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
ప్రధాని మోడీ ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించుటకు విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలుపుతూ వారి ఇంటిపరిసరాలను నేడు ఉదయం 10గం.లకు కార్యక్రమం చేపట్టాలని కోరుతూ పట్టణంలోని 20వ వార్డులోని విజ్‌డమ్ హై స్కూల్ ఆవరణలో పరిశుభ్రతపై శనివారం మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులచే పాఠశాల ఆవరణలో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉజగిరి శ్రీనివాస్, మున్సిపల్ ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ఆర్‌ఐ అక్షయ్, ఎన్విరాన్‌మెంట్ విష్ణు,ముజీబ్, నిజాం,నాయక్, ప్రిన్సిపాల్ రామరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం

వేములవాడ, ప్రభాతవార్త.
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఇల్లు, పార్టీ కార్యాలయంపై దాడికి యత్నించిన ఎంఐఎం దిష్టిబొమ్మను శనివారం బిజెపి పట్టణ, రూరల్ శాఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు మాట్లాడుతూ పండుగ పేరిట ఎంఐఎం పార్టీ జరిపే చర్యలపై పోలీసు నిఘా లేకపోవడం బాధాకరమని అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలు బొమ్మగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వేములవాడ రూరల్, మండలం అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు పిన్నింటి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మల్లాపూర్‌లో గ్రామ గ్రామాన బిజెవైఎం



మల్లాపూర్ - ప్రభాతవార్త :
మల్లాపూర్ మండలంలో గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అనే కార్యక్రమంను బిజెవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ మేరకు మండలాధ్యక్షుడు మాట్లాడుతూ ఎంతో మంది యువకులు ఆత్మ లబిదానాలతో నీళ్ళు, నిధులు, నియమకాలు అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఈ రోజు నిరుద్యోగ యువతను పూర్తిగా నట్టేట ముంచిందని బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసం చేస్తూ వచ్చిందని ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వకుండా వారి జీవితాలను ఆగమాగం చేస్తుందని మండిపడ్డారు. ఈ విషయమై కెసిఆర్ ప్రభుత్వం వైఫల్యాలను, యువతను మోసంచేస్తున్న తీరును గ్రామా గ్రామాన యువతి, యువకులకు తెలియజేసి కెసిఆర్ ప్రభుత్వంకు రాబోయే ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పడమే లక్ష్యంగా ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డిమాండ్లను తక్షణమే పరిష్కారించాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల దీక్ష శిబిరంను జువ్వాడి సందర్శించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ తక్కువ వేతనంతో ఎక్కువ సేవలందిస్తున్న ఆశ వర్కర్ల డిమాండ్లు తక్షణమే పరిష్కారించాలని వారి కనీస హక్కులు అయినా నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాగే రూ.5లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ఈఎస్‌ఐ సదుపాయం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ్యాక్షుడు జెట్టి లింగం, అల్లూరి మహేంధర్‌రెడ్డి, మండలాధ ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, అందె మారుతి, భవితరాణి, జెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన చిట్టపురం భూమేశ్వర్ అనే వ్యక్తి ఉపాధీ నిమిత్తం గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ బాటపట్టాడు. కుటుంబ సభ్యులను చూసేందుకు గత సంవత్సరం క్రితం ఇంటికి వచ్చి తిరిగి మళ్ళీ కువైట్ వెళ్ళాడు. దురదృష్టవశాత్తు వెళ్ళిన కొద్ది రోజులకే అనారోగ్యం బారిన పడ్డాడు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం గత నెల రోజుల క్రితం కువైట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఈ నెల 20న భూమేశ్వర్ మృతి చెందినట్లు అతను పని చేసే కంపెనీ నుండి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అప్పులు తీర్చి క్షేమంగా ఇంటికి తిరిగివస్తాడు అనుకున్న భర్త చనిపోయాడని తెలిసి భార్య లావణ్య, తల్లి గంగవ్వలు రోధిస్తున్నారు. మృతుడికి ముగ్గురు పిల్లలు కాగా అందులో ఒకతను వికలాంగుడు గల్ఫ్‌లో మృతి చెందిన భూమేశ్వర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఆజాదికా అమృత్ మహోత్సవంలో పోస్టల్ అధికారుల శ్రమదానం, ర్యాలీ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ మేరి మాటి మేరి దేశ్ అనే కార్యక్రమాన్ని దేశమంతటా నిర్వహించారు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయ ఆవరణలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఓదెల, మడక గ్రామాలలో మేరా మిట్టి మేరా దేశ్ అనే కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ర్యాలీ నిర్వహించి ఆయా గ్రామాల్లోని మట్టిని సేకరించామని, ఈ విధంగా సేకరించిన మట్టిని న్యూ ఢిల్లీలో గల పిఎంవో ఆఫీస్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇలా సేకరించిన మట్టితో ఢిల్లీలో స్వాతంత్ర్య సమరయోధుల, అమరవీరుల స్థూపం నిర్మించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకుని ఇట్టి మహత్తర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఏఎస్‌పి సునీల్, తపాలా ఇన్స్పెక్టర్లు ఏ. మోహన్, పోస్ట్‌మాస్టర్ ఆవిడపు స్వామి, మెయిల్ ఓవర్సీర్‌లు సబ్ ఆఫీస్ పరిధిలోని బిపిఎంలు, ఏబిపిఎంలు, ఓదెల సర్పంచ్ ఉదయ దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మడక సర్పంచ్ మేడగోని భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**-విద్యార్థులకు తన సొంత డబ్బులతో సైకిళ్ల పంపిణీ**

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు సొంత డబ్బులు ఖర్చుచేసి 15సైకిళ్లను కొనుగోలు చేసి నిరుపేత విద్యార్థులకు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరల్లోకి వెళ్తే మానకొండూర్ పచ్చునూర్ గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రం అధ్యాపకులు పెద్ది సంతోష్ గత కొంతకాలంగా పాఠశాలలో ఉపాధ్యాయునిగా విద్యార్థులకు నాణ్యమైన విద్య క్రమ శిక్షణతోపాటు మరెన్నో సేవలు అందించారు. పచ్చునూర్ ప్రభుత్వ పాఠశాలకు 6,7,8వ తరగతి విద్యార్థి, విద్యార్థినులు దూం ప్రాంతాలనుండి కాలనడకన వస్తు విద్యను అభ్యసిస్తుంటారు. దూరప్రాంతంలో నుండి వచ్చే విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని తపనతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంతోష్ తన సొంత డబ్బులతో 15సైకిళ్లను కొనుగోలు చేసి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఒక్కో సైకిల్‌కి సుమారు 8వేల రూపాయలను ఖర్చుతో మొత్తం 15సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసే సంతోష్ ఇటీవల బదిలీపై నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లినప్పటికీ విద్యార్థులకు ఇచ్చినమాట నిలబెట్టుకోవడం కోసం విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.



విద్యార్థుల చదువు కోసం వారి భవిష్యత్తుకోసం తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన తెలిపారు. నిరుపేద విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడు సంతోష్ అందించి సేవలను మానవత్వాన్ని చూసి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రజలు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం ఉపాధ్యాయుడు సంతోష్‌కు ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తండ్రి చేతిలో కుమారుడి హతం

**-నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో నరికి చంపిన తండ్రి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిద్రిస్తున్న సమయంలో కుమారుడిని తండ్రి గొడ్డలితో నరికి చంపిన సంఘటన శనివారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని సముద్రలింగాపరం గ్రామానికి చెందిన కుంట సాయిలు కుమారుడైన కుంట రమేష్ (30)ని గొడ్డలితో చంపి హతమర్చాడు. కొడుకును హతమార్చిన అనంతరం తమ్ముడిని గొడ్డలితో నరికి చంపానని తండ్రి సాయిలు తన కూతురి పెంటం సత్తవ్వకు ఫోన్‌చేసి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కూతురు వెళ్లి చూసే సరికి తన తమ్ముడు శవమై ఉండగా వెంటనే సత్తవ్వ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్క కధనం ప్రకారం విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న తమ్ముడు రమేష్ తాగుడుకు బానిసై ఉద్యోగం చేయకపోవడంలో ఉద్యోగం నుండి తొలగించినట్లు తెలిపింది. ఉద్యోగం నుండి తొలగించిన అనంతరం కులవృత్తయిన చేపలు పడుతూ దాని ద్వారా వచ్చిన డబ్బులతో తాగుతూ ఉండేవాడని, ఆ డబ్బులు సరిపోక పెద్ద తమ్ముడిని మరియు తల్లితండ్రులను డబ్బులు ఇవ్వమని రోజు గొడువ చేస్తూ వారిని కొట్టి ఇబ్బంది పెట్టేవాడని ఇట్టి విషయమై తమ తల్లితండ్రులు పలుమార్లు చెప్పుకుని భాదపడేవారని ఫిర్యాదులో వివరించారు. తల్లితుండ్రులకు వచ్చే పెన్షన్ డబ్బులు ఇవ్వమని కుమారుడు పెట్టి బాధలు భరించలేక విసిగిపోయిన తండ్రి కొడుకును ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని ఉదయం 8 గంటలకు నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో నరికి చంపి హతమార్చారని కూతురు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేల సీఐ కె. శశిధర్‌రెడ్డి, స్థానిక ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకేని దర్యాప్తు జరుపుతున్నారు.

# బిఆర్ఎస్‌అభివృద్ధి చూసి ...రసమయికి అండగా

**- 500 మంది చేరిక**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కేసీఆర్ ప్రభుత్వం చేసిన అబివృద్దిని చూసి రసమయి అన్నకు అండగా మండలంలోని మొగిలిపాలెం,తిమ్మాపూర్,పోరండ్ల,మహాత్మనగర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బిజేపి పార్టీలకు చెందిన 500 మంది శనివారం క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల అబివృద్దికి కృషి చేసిందని ,ఆరవైయేండ్ల కాంగ్రెస్ పాలనలో స్కాంలతో నిండాముంచిందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు.మండలంలోని కాంగ్రెస్,బిజేపి పార్టీలకు చెందిన సుమారు 500 మంది బిఆర్ఎస్ లో చేరగా వారందరికి గులాబికండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే బంగారు తెలంగాణకు భవిష్యత్ ఉంటుందన్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వమని వచ్చే పార్టీలను నమ్మవద్దని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో యువకులకు అనేక ఉపాధి సంక్షేమ పథకాలను అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు,నుస్తూలాపూర్ సర్పంచ్ రావుల రమేష్,బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి,నాయకులు పాశం అశోక్ రెడ్డి,మాజీ బిఆర్ఎస్ మండల అద్యక్షులు దుండ్ర రాజయ్య యాదవ్,రెడ్డి తిరుపతి రెడ్డి,మాతంగి లక్ష్మన్,మాదన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

# ఓవైసిల దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



కరీంనగర్‌లో ఎంపి బండి సంజయ్ ఇంట్టి వద్ద బైక్ ర్యాలీతో అలజడి సృష్టించడం ప్రభుత్వ నిర్లక్ష్యం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబొయిని గోపి అన్నారు. ఎంపి బండి సంజయ్ ఇంట్టి వద్ద ఎంఐఎం కార్యకర్తలు దాడి నిరసనగా శనివారం పట్టణంలోని బిజెపి పట్టణ శాఖ అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఓవైసిల దిష్టి బొమ్మను బిజెపి శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కిలుబోమ్మగా మారి మత విద్వేశాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హిందువుల పండుగలకు కఠిన అంక్షలతో అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, వారి పండగలకు మాత్రం అంక్షలు విదించడం లేదని అరోపించారు.హిందువుల పై బిజెపి పై దాడి చేయడం జరుగుతుందని వాటిని తిప్పి కోడుతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఆడేపు రవీందర్,పట్టణ ప్రధాన కార్యాదర్శి నరేష్,ఉపాధ్యక్షులు ఆదిపెల్లి శ్రీనివాస్,రాజు, సదానందం,నవీన్ యాదవ్,అర్జున్,అర్జున్,అనిల్ మైసయ్య,బాలకిషన్,శ్రీనివాస్, మల్లేశం, గణేష్, శ్రీనివాస్, సత్యం,రామకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ సమావేశం

**-13 అంశాలు అమోదం**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ అధ్యక్షతన



శనివారం సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి 13 ఎ జెండా అంశాలను అమోదం చేయడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కళ తెలిపారు.ప్రతి వార్డులో అన్ని రకాల మౌళిక వసతుల కల్పించడం మున్సిపల్ కౌన్సిల్ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు మెప్మా సిబ్బంది,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మెప్మా సిబ్బంది ఆర్‌పిలకు 2వేల వేతనం పెంచినందుకు కేసిఆర్,కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనుక్షణం మహిళ సమైక్య సంఘూలను అభివృద్దికి కృషి చేస్తు ప్రభుత్వ పథకాలను అమలులో తమ దైన పాత్ర పోషించడం జరుగుతందని అన్నారు.సంఘటిత ,అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అందని రుణ మాఫీ... అయోమయంలో రైతులు

**చందుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి స్థాయిలో రాకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. చందుర్తి మండలంలో చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 200 మందికి పైగా ఇంకా రుణ మాఫీ రావాల్సి ఉంది. సనుగుల ప్రాథమిక సహకార సంఘంలో 100 మంది వరకు రైతులకు రుణ మాఫీ రావాల్సి ఉంది. చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో కూడా రైతులకు లక్షల రూపాయల రుణ మాఫీ ఇంకా రావాల్సి ఉంది. 2018 డిసెంబర్ 12వ తేదీ లోపు రుణాలు తీసుకున్న రైతులకు రుణ మాఫీ వర్తించనుంది. మొదటి విడతగా లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేశారు. లక్ష రూపాయలు ఉన్న రుణాలను దశల వారీగా మాఫీ చేస్తున్నారు. పూర్తి స్థాయిలో రుణ మాఫీ రాకపోవడంతో ప్రతి రోజూ రైతులు బ్యాంక్ వద్దకు వచ్చి వివరాలను తెలుసుకుంటున్నారు. లక్షల రూపాయలు ఉన్న వారికి రుణ మాఫీ రాకపోవడంతో నిరాశతో వెను తిరుగుతున్నారు. ప్రభుత్వం దశల వారీగా



రుణ మాఫీని అందజేస్తుంది. అక్టోబర్ 10వ తేదీ లోపు పూర్తి స్థాయి రుణ మాఫీ వస్తుందని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఏది ఏమైనా రుణ మాఫీ పూర్తి స్థాయిలో రాకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు.

# ఒక్క వర్షానికే కూలిన డ్రైనేజి

**- అశ్రద్ధ, నిర్లక్ష్యపు పనులు - నాణ్యతా లోపమే కారణం అంటున్న గ్రామస్తులు**

**- కరువైన ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేక నాణ్యతా లోపంతో,అశ్రద్ధ,నిర్లక్ష్యపు పనుల కారణంగా జగిత్యాల జిల్లా బుగ్గారంలోని డబుల్ రోడ్డుకు ఇరుప్రక్కల నిర్మించిన డ్రైనేజి ఒక్క వర్షానికే కూలిపోయింది. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి,తెల్లారే సరికి డ్రైనేజి కూలిపోవడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి,నాణ్యతా లోపానికి నిదర్శనం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజితో పాటు డబుల్ రోడ్డు,డివైడర్‌లు కూడా నాణ్యతా లోపంతో నిర్మించబడ్డాయని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులకు, ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి అశ్రద్ధ, నిర్లక్ష్యపు, నాణ్యతా లోపం పనులపై ఉన్నతాధికారులు



స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనవసరంగా ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయొద్దని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓటమి భయంతోనే దుష్ప్రచారం

**- పోయేది ఎవరూ లేరు... వచ్చేది ఎవరూ లేరు... అంతా మైండ్ గేమ్**

**- రామగుండంలో బిఆర్‌ఎస్ వింత ధోరణి**

**- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గత రెండు నెలలుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు బిఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని రామగుండం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ కాదు కానీ, కనీసం కార్యకర్త కూడా బిఆర్‌ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా లేరని వారు పేర్కొన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన 11 మంది సభ్యులు కార్పొరేటర్లుగా గెలుపొందగా, అందులో 9వ డివిజన్ కార్పొరేటర్ జనగామ కవిత సరోజిని బిఆర్‌ఎస్‌లో చేరిందని, దాసరి సావిత్రి అనారోగ్యంతో మృతి చెందారని, ఈ రెండు పోనూ 9 మంది కార్పొరేటర్లు తమ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, ఆ తొమ్మిది మందిని ఈ రోజు విలేకరుల సమావేశంలో ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు బిఆర్‌ఎస్‌లో చేరేంత పరిస్థితి లేదని వారు అన్నారు. ఇలాంటి దుర్మార్గపు ప్రచారాలు మానుకోవాలని వారు హితవు పలికారు.

**రాజ్‌ఠాకూర్ గెలుపే లక్ష్యంగా ముందుకు...** రామగుండం నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలుపు ఏకైక లక్ష్యంగా తామందరం ముందుకు పోతున్నామని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి, సహించలేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ పార్టీలో చేరుతున్నట్లు అసత్యపు ఆరోపణలు చేసే స్థాయికి దిగజారారని అన్నారు. కోరుకంటి చందర్ లక్షలాది రూపాయలు వెచ్చించి, పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు పెట్టి ఆయన తన అభద్రతను చాటుకుంటున్నారని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా అన్ని, అభివృద్ధి పనులు చేసుంటే ఊర ంతా ఆయన ఫ్లెక్సీలు ఎందుకు పెట్టుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. రామ గుండం ప్రజలు మక్కాన్‌సింగ్ గెలుపు కోసం నిర్ణయించుకొని ఉన్నారని ఆయన చెప్పారు.

**రామగుండం లీడర్లు అమ్ముడుపోతారు కానీ... ప్రజలు కాదు**

రామగుండం నియోజక వర్గంలో కొంత మంది నాయకులు ఎన్నికల




సందర్భాల్లో పార్టీలు మారి అమ్ముడు పోతారని, ప్రజలు మాత్రం విజ్ఞతతో ఉండి, సరైన నిర్ణయం తీసుకుంటారని వారు అన్నారు. ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రజలు నిర్ణయించుకున్నారని, ఈ విషయం తెలిసిన బిఆర్‌ఎస్ నాయకులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని వారు అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ లాగా తాము డబ్బు సంచులు పట్టుకొని తిరగడం లేదని ఎద్దేవ చేశారు.

**రామగుండంలో పార్టీ నాయకునికే టికెట్ ఇస్తారు : వదంతులు నమ్మవద్దు**

గత ఇటీవల కాలంలో కొంత మంది రోజుకో నాయకుడు తమకే కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని, ప్రజల్లో లేని పోని ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం, ఢిల్లీ అధిష్టానం కూడా సీనియర్ నాయకుడు, పెద్దపల్లి జిల్లా కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కే కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. ఎన్నికల సమయానికి అవసరానికి ఒక పార్టీ మారి ఎన్నికల్లో పోటీ చేసే నాయకులను కాంగ్రెస్ పార్టీ దరి చేరనివ్వద్దని ప్రజలు గ్రహించాలని వారు అన్నారు. రామగుండం నియోజక వర్గం వాస్తవ్యుడయిన రాజ్‌ఠాకూర్‌కు టికెట్ ఇచ్చి తీరుతుందని, ఆయన గడిచిన పది సంవత్సరాలుగా నియోజక వర్గ ప్రజల వెంట ఉంటూ కష్టాలు, సుఖాల్లో భాగస్వామి అవుతున్నాడని, పార్టీ ఏనాడో గ్రహించిందని, ఎన్నికల టైంకు టిక్కెట్టో టిక్కెట్టు అంటూ అని తిరిగే నాయకులకు శృంగ భంగం తప్పదని వారు ఎద్దేశ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ముస్తాఫా, నగునూరి సుమలత, గాదం విజయ నంద్, సనా ఫక్రుద్దీన్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, ఎం.రవి కుమార్, టి.యుగేంధర్ తోపాటు నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వర్గీకరణ కోసం కిషన్ రెడ్డిని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఎసీ స్సీ వర్గీకరణ అమలయ్యే విధంగా ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడాలని పాలకుర్తి మండలానికి చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వారు ఆయనకుఅందజేసిన విజ్ఞాపన పత్రంలో కోరారు. నరేంద్ర మోడీ 2014లో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ అది ఇంత వరకు అమలులోకి రాలేదని ఎంఆర్‌పిఎస్ నాయకులు కిషన్ రెడ్డి, అలాగే భారతీయ జనతా పార్టీ ఓబిసి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లారు. 2014 నుంచి ఇప్పటి వరకు మోడీ ఇచ్చిన వాగ్ధానాల మేరకు వంద రోజులే కాకుండా 3వేల రోజులు గడిచాయని, కాబట్టి ఇప్పటికైనా నరేంద్ర మోడీ రేపు మహబూబ్ నగర్‌లో ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేసే విధంగా బిజెపి నాయకులు సహకరించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు శంకర్ మాదిగ విజ్ఞప్తి చేశారు.



# ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపికపై అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లిజిల్లా పరిధిలోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో ప్రభుత్వ పథకాలైన దళితబంధు, బిసి బంధు, గృహాలక్ష్మి, మైనార్టీ బంధు పథకాల్లో లబ్దిదారులను ఏవిధంగా గుర్తించటం జరిగిందో తెలియజేస్తూ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు శనివారం జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వ పథకాలకు అర్హులను అధికారులు గుర్తించి మండల అభివృద్ధి అధికారుల ద్వార లబ్దిదారులను విచారణ చేసి తుది జాబితా ప్రకారం జిల్లా అధికారులు అర్హులను గుర్తించి వారికి మాత్రమే ఈపథకం అమలు చేయాలన్నారు. కాని లబ్దిదారుల జాబితాలో అనరు హ్లైన వారిని కూడ పథకాలు అందించినట్లు మా దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహాలక్ష్మి పథకాలు ఏవిధంగా అధికారులు గుర్తించారో పూర్తి సమాచారం తెలుపుతూ జిల్లా అధికారులతో వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు.

## అబ్బాపూర్‌లో బీటీ రోడ్ ప్రారంభించిన

# సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్




**జూలపల్లి,ప్రభాతవార్త :** బీటీ రోడ్ ప్రారంభం,ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో బీటీ రోడ్ ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మౌలిక సదుపాయాల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రణాళిక బద్ధంగా నాయకులకు కావాలసినటువంటి అన్ని సౌకర్యాలను చేసి పెట్టడం కావచ్చు కేసీఆర్ ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కావచ్చు,వ్యవసాయ రంగం పైన ప్రత్యేకమైన దృష్టి సాధించాడు. క్రమ పద్ధతి కలిగినటువంటి ఒక అభివృద్ధి కరమైనటువంటి రాష్ట్రంగా ఏ గ్రామం చూసినట్టుగా మనకు అభివృద్ధి ఈ రోజు 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఒక ఇటువంటి ఒక అభివృద్ధి కరమైనవంటి రాష్ట్రంగా ఏ గ్రామంలో చూసినా కొట్టొచ్చినట్టుగా మనకు అభివృద్ధి కనబడే విధంగా మనకు ఈ రోజు చూస్తున్నాం దేశంలో ఇటువంటి పరిస్థితి ఏ రాష్ట్రంలో కూడా ఎక్కడ కనబడదు. మనకు రకరకాల మాటలు చెప్పే మాయగాళ్ళు వస్తారు. ఎన్నికలు వచ్చాయి. అంటేనే ఇవాళ పని అది ఆ చివరి నిమిషంలో వచ్చి మేము అది మేము ఇది ఈ ప్రభుత్వం ఏం చేయలేదు. ఏం పట్టించుకోలేదని రకరకాల మాటలు చెప్పే ప్రయత్నం చేస్తారు. కోట్ల రూపాయలు ప్రజలదనం ప్రజలకు మరి చెందాలనేదే ముఖ్యమంత్రి యొక్క ఉద్దేశం ఇక్కడ ఇవన్నీ జరుగుతుంటే కూడా ఏం జరగనట్టు మల్ల వాళ్ల చేదు మాకు చాలా దండిగా చేస్తామన్నట్లు మాటలు చెప్పబోతున్న ప్రతి ఊళ్లే అన్ని పార్టీలు ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏం చేసిందో మీకు తెలుసు మాకు తెలుసు అల్లాడిపోయిన వీడియో ప్రభుత్వం ఇంత మంచిగా పనిచేసే ప్రభుత్వం ఉన్నప్పుడు గాని ప్రజలకు మౌనిక రాకండిగా చెప్పేసాను లేదా పెట్టకపోతే చెప్పండి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి,సర్పంచ్ ఈర్ల మల్లేశం,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,కుమ్మరి కుంట సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,కుమ్మరికుంట ఎంపిటిసి తమ్ముడవేన మల్లేశం,ఎంపివో కిరణ్,టిఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్,మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు ఇనుకొండ జితేందర్‌రెడ్డి ఆద్వర్యంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం ఆర్ఐ అక్బర్ మాట్లాడుతూ రెండంచెల పద్ధతిపై ,రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,దళితుల పట్ల అమానూషంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. యంపీడీఓ రవిందర్‌రెడ్డి,ఎంపీఓ.కిరణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి అరుణ్,ఏపీఓ లలితా,పౌరునంది జలపతి తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెట్ ఉస్సేన్ బోల్ట్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో అద్భుత విజయాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్ ప్రభాతవార్త:** ట్రాక్ ఆండ్ ఫీల్డ్ చరిత్రలో గొప్ప అథ్లెట్లలో ఒకరిగా కీర్తి గడించిన ఉస్సేన్ బోల్ట్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించి, అద్భుత విజయాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. జిల్లా కేంద్రంలోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్‌లో 14, 16, 18, 20 సంవత్సరాల లోపు బాల, బాలికలకు, పురుషులకు, మహిళలకు నిర్వహించిన 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపి, ఎసిఎల్బిలతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 1 వరకు జరగనున్న ఈ పోటీలలో తెలంగాణలోని 33 జిల్లాల నుండి 1250 మంది క్రీడాకారులు పాల్గొనడం గొప్పవిశేషమని తెలిపారు. ప్రస్తుతం జరుగుతన్న ఆసీయా క్రీడల్లో పాల్గొన్న భారత క్రీడాకారులు ప్రతి విభాగంలో వరుసగా విజయాలను సాధిస్తున్నారని, క్రీడల్లో రాణించాలంటే ఒలింపిక్ క్రీడాల్లో గొప్ప అథ్లెట్‌గా కీర్తి గడించిన ఉస్సేన్ బోల్ట్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. క్రీడాకారులకు బోల్ట్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం సమున్నతంగా గౌరవిస్తు వారికి మంచి గుర్తింపును, సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఒకప్పుడు క్రీడల వైపు పిల్లలను పంపించాలంటే తల్లితండ్రులు విముఖతను చూపించేవారని, కాని ఇప్పుడు సరైన ప్రోత్సాహన్ని అందిస్తూ క్రీడల పోటీలకు పిల్లల వెంట వచ్చి ఉత్సాహాన్ని అందిస్తున్నారని, నా కూతురుని కూడా క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. క్రీడాకారులకు జిల్లా యంత్రాంగం తరపున కావలసిన సహకారాన్ని అందిస్తామని, క్రీడాకారులు మరిన్ని మంచి స్థానాలను అదిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం 18 సంవత్సరాల బాలికల విభాగంలో 3 కేజీ షాట్ ఫుట్‌లో గెలుపొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన ఎం.సంగీతకు స్వర్ణం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఏ.హారిక సిల్వర్, ఖమ్మం జిల్లాకు చెందిన పూజితకు బ్రౌంజ్‌లను అదేవిధంగా పురుషుల విభాగంలో గద్వాల జిల్లాకు చెందిన జి.వెంకటేష్ స్వర్ణం, సిద్దిపేట జిల్లాకు చెందిన షేక్ మహబూబ్‌కు సిల్వర్, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎం.అశోక్‌రెడ్డిలకు కలెక్టర్, సిపిలు బహమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అర్జున అవార్డు గ్రహీత జె.శోభ, అంతర్జాతీయ క్రీడాకారులు కల్పనారెడ్డి, నాగమణి, డివై ఎస్ఓ రాజవీర్, టిఎఎ అధ్యక్షులు స్థాన్లీ, సెక్రటరీ సారంగపాణి, రాజేష్, మహిపాల్ రెడ్డి, పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.




# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

- సోషల్ మీడియాలో మత ఘర్షణలను సృష్టించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము
- శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కృషి చేస్తుంది - పోలీస్ కమీషనర్ సుబ్బరాయుడు

**కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు హెచ్చరించారు. శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా కరీంనగర్ జిల్లాలోని పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో శుక్రవారం జరిగిన ర్యాలీకి కరీంగనర్‌లోని మర్కజీ మిలాద్ కమిటీ అనుమతి కోరిందని పోలీస్ కమీషనర్ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. సంబంధిత పోలీస్ అధికారులు నిర్దేశించిన రూట్ మ్యాప్ ప్రకారం పరిమితులతో కూడిన అనుమతి ఇచ్చామన్నారు. కానీ మిలాద్ ఉన్ నబి ర్యాలీలో పాల్గొన్న కొందరు యువకుల పోలీస్ వారు ఇచ్చిన రూట్ మ్యాప్‌లో కాకుండా అనుమతి పరిమితులని అతిక్రమించి ఒక గుంపుగా ఏర్పడి కరీంనగర్ పలు వీధుల్లో ర్యాలీగా వెళ్లినట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆఫీస్ వీధిలో కూడా ర్యాలీగా వెళ్ళటం జరిగిందన్నారు. ఈ సంఘటన గురించి బీజేపీ పార్టీకి చెందిన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు కరీంనగర్ పోలీసులకు తమ పార్టీ ఆఫీసుపై దాడి జరిగిందని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారని చెప్పారు. తక్షణమే స్పందించి విచారణ చేపట్టామని, సంఘటన ప్రదేశంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులని, సీసీ కెమెరాలను కూడా పరిశీలించమన్నారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీకి చెందిన యువకులు కొంతమంది ఒక గుంపుగా ఆ వీధి గుండా వెళ్లారని, కానీ దాడి చేసినట్లుగా జరిపిన విచారణలో ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు. విచారణ ఇంకా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన రూట్ మ్యాప్‌లో కాకుండా అనుమతి పరిమితులు అతిక్రమించి గుంపుగా ఏర్పడి ర్యాలీగా తిరిగిన 15 మంది యువకులను గుర్తించి వారిపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశామని, వారిపై విచారణ కొనసాగుతుందని తెలిపారు. వారి వాహనాలను కూడా సీజ్ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంఘటన జరిగిందని తెలిసిన వెంటనే పోలీసులు బీజేపీ పార్టీ ఆఫీస్ వద్దకు చేరుకున్నారని తెలిపారు.



భాద్యులను గుర్తించి చర్యేలు తీసుకుంటామని తెలిపిన వినకుండా బీజేపీ పార్టీ ఆఫీసులో గల వ్యక్తులు, కార్యకర్తలు నిరసనగా, గుంపుగా ఏర్పడి చేతుల్లో కర్రలు తీసుకుని రోడ్లపై వచ్చి ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా, చట్టాన్ని చేతుల్లోకిఇ తీసుకునే చర్యలకు పాల్పడ్డారాని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు వారితో దురుసుగా ప్రవర్తించి వాగ్వివాదానికి దిగి పోలీస్ విధులకు ఆటకం కలిగించిన వారిని కూడా గుర్తించి భాద్యులపై చట్ట పరంగా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా, సోషల్ మీడియా నందు దుష్ప్రచారం చేసిన వారిని కూడా గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లాలో అన్ని మతాలకు చెందిన ప్రజలు వారి వారి పండుగలను శాంతియుత వాతావరణంలో సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు. ఏవైనా చిన్న చిన్న సంఘటనలుఏ జరిగినా లేక ఏదైన వర్గానికి చెందిన వారికి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొనే చర్యలకు పాల్పడవద్దని పలుమార్లు మత పెద్దలకు అవగాహన కల్పించామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై, చట్టాన్ని ఉల్లంఘించి వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో మత ఘర్షణలకు దారి తీసే పోస్టులు పెట్టడం, దుష్ప్రచారాలు చేసే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదన్నారు. ప్రజల శాంతి భద్రతలే ముఖ్యమని వాటికి విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్ట పరిధిలో చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## మత్తునిచ్చే పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలి

- తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు అరికెళ్ళ దేవయ్య



**కరీంనగర్ ప్రభాతవార్త:** దేశంలో అత్యధికంగా ఉన్నటువంటి యువతరాన్ని మత్తునిచ్చె పదార్థాలకు దూరంగా ఉంచి వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు అరికెళ్ళ దేవయ్య తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పిల్లలలో మత్తు పదార్థాల దుర్వినియోగం నివారణపై ఒక రోజు శిక్షణ, అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్‌లతో కలిసి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు అరికెళ్ళ దేవయ్య పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండేలా చూసే బాధ్యత తల్లిదండ్రులతో పాటు మనందరిదని, ప్రతి కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం ద్వారా ఎదుర్కోవాల్సిన నష్టాన్ని గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పట్టణాల నుండి గ్రామాల దాక వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో పలువురు వ్యాపారులు లిక్కర్ తోపాటు సహాజసిద్ధంగా లభించే కల్లులో కూడా కెమికల్‌న్స, గాంజ వంటి మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నారని, అవి మనిషి మెదడుపై నేరుగా ప్రభావాన్ని చూపించడంతో వాటిని ప్రతిరోజు తీసుకోవాలనే భ్రమలో అందరు ఉంటున్నారని తెలిపారు. మనిషి మెదడుపై ప్రభావాన్ని తీవ్రస్థాయిలో చూపే డ్రగ్స్‌ల వాడకం ద్వారా వారికి తెలియని ఉత్సాహాన్ని పొంది తెలియకుండానే వారు నేరాలను, విచక్షణ రహిత పనులకు పాల్పడుతారని, డ్రగ్స్‌కు బానిసై నేరాలకు పాల్పడే వారికి మొదటగా సరైన వైద్య చికిత్సను అందించి ఆ తరువాత చట్టం ప్రకారం శిక్షలను విధించాలని సూచించారు. అదేవిధంగా నిత్యం మనం చూసే పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ప్రాథమిక దశలోనే నిరోధించడంలో జిల్ల వైద్యాధికారులు, డ్రగ్స్ కంట్రోల్ విభాగం వారు తగిన విధంగా చర్యలు తీసుకుంటు అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు. ప్రతి మెడికల్ షాపులో హెచ్, ఎక్స్ గ్రూప్లకు చెందిన మందులను వేరుగా నిలువ చేయాలని, తద్వారా వాటిని పిల్లలకు చేరకుండా చూడగలుగుతామని తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలు ఎన్ని రకాలుగా ఉన్నాయి, వాటిని ఏవిధంగా పిల్లలు ఉపయోగిస్తున్నారు. వారిని ఎలా గుర్తించ వచ్చు, సంబంధించిన చట్టాలు, పోలీస్, ఎక్సైజ్, వైద్య, విద్య, వెల్ఫేర్ అధికారులు విధులు, వివిధ అంశాలపైన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు, జిల్లా సంక్షేమ అధికారి రస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డీసీపీఓ శాంతి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, లేబర్ కమిషనర్ రమేష్ బాబు, అడిషనల్ పోలీస్ కమీషనర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ విజయ్‌కుమార్, 1098 కోఆర్డినేటర్ సంపత్, సీడీపీఓలు మండల విద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం కవ్వింపు చర్యలపై భగ్గుమన్న బీజేపీ శ్రేణులు

- జిల్లా వాన్యప్తంగా నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు
- బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం
- భారీగా పోలీసుల మోహరింపు, బీజేపీ శ్రేణుల ముందస్తు అరెస్టులు
- ఎంఐఎం, బిఆర్ఎస్‌లు మత విద్వేష రాజకీయాలకు కుట్ర
- రాబోయే ఎన్నికల కోసమే ఎంఐఎం నేతలు, మంత్రి గంగుల రెచ్చగొట్టే చర్యలు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కార్యాలయంపై ఎంఐఎం మూకలు కవ్వింపు చర్యలపై బిజేపీ శ్రేణులు భగ్గుమన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జోన్ బీజేపీ శ్రేణులతో కలిసి తెలంగాణ చౌక్‌లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన ఆందోళన కార్యక్రమాలోలన బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుని ఎంఐఎం, బీఆర్ఎస్‌ల అరాచకాల తీరుపై మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసన, ఆందోళన కార్యక్రమాలను ఉద్దేశించి బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు. మజ్లీస్ అరాచకాలు రెచ్చగొట్టే కార్యక్రమాలలో బీఆర్ఎస్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. నిజాం ఆలోచన విధానాలతో రాజ్యమేలుతున్న నయా నిజాం కేసీఆర్ అండదండలతో రాబోయే ఎన్నికల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కార్యక్రామలు చేస్తున్నారని, కరీంనగర్‌లో ఎంఐఎం అరాచకాలు మంత్రి గంగుల కమలాకర్ కనుసనల్లోనే జరిగినట్లు అర్థమవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంఐఎం ఇలాగే గొడవలు సృష్టించి గంగుల కమలాకర్‌కు మైనార్టీ ఓట్లతో లబ్ధి చూకూరిన తీరును ప్రజలంతా గమనించాలన్నారు. ఎంపీ కార్యాలయం, ఇంటిపైనే దాడులకు ప్రణాళిక రచిస్తే పోలీస్, ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ఘటనకు బాధ్యులైన ఎంఐఎం నేతలు, కార్యకర్తలు, ఇందులో ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్న బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంటకరెడ్డి, నాయకులు బాస సత్యనారాయణ రావు, సాయిని మల్లేశం, గడ్డం నాగరాజు, రాపర్తి ప్రసాద్, బొంతల కళ్యాణ్, కటకం లోకేష్, ఊగిలేప సుధాకర్ పటేల్, సిద్ధి సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, బండారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులుగా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు దాటినా నేటికి మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల జీవితాల్లో కానీ జీతాల్లో కానీ మార్పు లేదని, చేసిన కష్టం కోసం నెలల తరబడి ఎదరు చూడాల్సిన దుస్థితి దాపురించిందని, ప్రభుత్వం సైతం 10, 12 నెలలకు ఒకసారి విడుదల చేసే బిల్లులు కూడా వడ్డీలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో ప్రకారం రూ.137 కోట్లు పెండింగ్ బిల్లులను వెంటనే కార్మికుల అకౌంట్‌లో జమ చేయాలని, లేనియెడల ఏఐటీయూసీ ప్రజా సంధాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటం మరింత ఉధృతం చేస్తామని సృజన్ కుమార్ హెచ్చరించారు.

## ఇంటింటికి వెళ్లి ఈకేవైసీ

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం, దుర్శెడ్ గ్రామంలో 4వ వార్డులో ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమంలో భాగంగా నాలుగో వార్డులో ప్రతి ఒక్కరికి కార్డులో పేర్లు ఉన్నవారి ఇంటికి వెళ్లి వృద్ధులకు, దివ్యాంగులకు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారికి ఇంటింటికి వెళ్లి ఈ కేవైసీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ గాజుల కిరణ్, పూదరి మహేష్, గట్టయ్య యాదవ్, 4వ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో మహిళ కమాండోలు

**- దండకారణ్యంలో కుంబింగ్.. రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో మహిళ ఫైటర్స్ సేవలు..**

**- మావోయిస్టుల కట్టడికి.. పోలీస్ శాఖ సరికొత్త వ్యూహం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నాటి పిపుల్స్ వార్ (నక్సలిజం) మొదలుకుని, నేటి మావోయిస్టుల వరకు నక్సలైట్ల ప్రభావిత రాష్ట్రాలలో మావోయిస్టుల ఏరివేత కోసం ఆనాటి నుండి ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ శాఖల సమన్వయంతో మెన్ ఫోర్స్ తో మాత్రమే భద్రత చర్యలు చేపట్టారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ కీకారణ్యాలలో శిక్షణ పొందిన సుమారు 1200మంది మహిళ కమాండోలు కుంబీంగ్ ఆపరేషన్లు దండకారణ్యంలో చేపట్టినట్లు తాజా వార్తలు వినవస్తున్నాయి. తాజాగా మరో కీలక నిర్ణయం అక్కడి పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఆపరేషన్లు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. శిక్షణ పొందిన మహిళ పోలీస్ కమాండోలను రేపు అసె ంబ్లీ జరగబోయే రాష్ట్రాలలో మహిళ కమాండోలచే నక్సల్స్ కార్యకలాపాలను కట్టడి చేయడానికి వ్యూహాలు రచించినట్లు తెలుస్తుంది. మావోయిస్టు పార్టీ తిరుగులేని పట్టు సాదించుకున్న దండకారణ్యంలో కేంద్ర, రాష్ట్ర వివిధ రకాల పోలీసు బలగాలు, భద్రత చర్యలు చేపట్టాయి. కేంద్ర పారామిలటరీ బలగాలతో పాటు స్థానిక పోలీసులు కీలక భూమిక పోషిస్తున్నప్పటికి బస్తార్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఇటీవలనే బస్తార్ ఫైటర్స్ ను సూశిక్తులుగా తీర్చిదిద్ది మావోల వేటకు రంగంలోకి దింపారు. బస్తార్ పూర్వ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మహిళ కమాండోలకు తోడుగా ఎప్పటికప్పుడు శిక్షణలు ఇస్తూ, వారి కనుసన్నలో మావోయిస్టుల ఏరివేత కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ మహిళ కమాండోలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన బస్తార్ పోలీసులు రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు సాఫిగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటీఫికేషన్ వెలువడే సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో బస్తార్ పోలీసు ఉన్నాతాధికారి ఐజీ సుందర్ రాజ్ మహిళ శక్తిని తయారు చేసామని, ఇటీవల ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సుమారు 1200మంది మహిళ కమాండోలచే ఈ సారి ఎన్నికల బందోబస్తు నిర్వహించేందుకు బస్తార్ ఐజీ కార్యచరణ రూపొందించారు. బస్తార్ ఉమ్మడి జిల్లాకు చెందిన మహిళలను మాత్రమే ఆ ప్రాంతం నుండి కమాండోలుగా ఏర్పాటు చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఛత్తీస్ఘడ్ పోలీస్ యంత్రాంగం ఇచ్చినట్లు తెలుస్తుంది. దంతేవాడ జిల్లాలో అక్కడి ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో పూజించేకునే దంతేశ్వరి మాత ఫైటర్స్ అని, సుక్మ జిల్లాలో దుర్గ ఫైటర్స్ అని పేరు కూడా పెట్టినట్లు తెలుస్తుంది. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా బస్తార్ అటవి ప్రాంతానికి చెందిన ఈ మహిళ కమాండోలకు అక్కడి అడవి ప్రాంతాలపై సంపూర్ణ అవగాహన ఉందన్న ఆలోచనతో పోలీస్ అధికారులు ఈ ప్రాంతంలోని మహిళలను ప్రత్యేక రిక్రూట్మెంట్ చేసినట్లు తెలుస్తుంది.

### హైద్రాబాద్‌లోనే శిక్షణ..

నక్సల్స్ ఏరివేత కార్యకలాపాలలో దేశంలోనే తెలంగాణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 1980 దశాబ్దం నుండి ఉత్తర తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల పోలీసులు నక్సల్స్ కార్యకలాపాలను ప్రత్యేక్షంగా చేసారు. 20 సంవత్సరాల పాటు మందు పాతరలు, క్లైమోర్ మైన్‌లు పేల్చడం, పోలీసులే లక్ష్యంగా నక్సల్స్ చేసిన దాడులు కొకొల్లాలు. ఓ వైపున టార్గెట్‌లను హతమార్చేందుకు ఆయుధాలతో కాల్పులు జరుపుతూ మరోవైపున కుంబీంగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న పోలీసులకు మట్టుపెట్టేందుకు మావోలు వేసిన వ్యూహాలు ఆనాడు పాలక ప్రభుత్వాలను కంటినిండా నిద్రలేకుండా చేసింది. పోలీసులను హతమార్చిన సంఘటనలు తెలంగాణ ప్రాంతంలో సర్వసాధారణమేనని చెప్పవచ్చు. ఒక దశలో పోలీస్‌స్టేషన్‌లపై దాడులు చేసిన సంఘటనలు ఎన్నో, మరెన్నో... వృత్తిలో భాగంగా ఆరోజుల్లో బయటకు వెళ్లిన పోలీసులు, ఇంటికి తిరిగి వస్తాడన్న గ్యారెంటీ లేదు. అలాంటి పరిస్థితుల్లో నక్సల్స్ ఏరివేత కోసం, పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ ప్రాంత పోలీసులకు ఆర్మీ శిక్షణ ఇప్పించి, గుట్టల్లో ట్రిగ్గింగ్ చేయడం, స్పెషల్ సెలబస్ తయారు చేసారు. వాగులు, వంకలు దాటడం, నక్సల్స్ మందుపాతరాలను, డంపులను గుర్తించడంతో పాటు ఇలా అన్ని రకాల అంశాలపై మహిళ కమాండోలకు శిక్షణ ఇచ్చినట్లు తెలస్తుంది.

### ముళ్లును ముళ్లుతోనే...

ఛత్తీస్ఘడ్‌లో పోలీసు అధికారులు దండకారణ్యంలో మావోయిస్టుల ఎత్తులకు పైఎత్తులు వేయడానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ఇంతకాలం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ బలగాలను మట్టుపెట్టడంలో నక్సల్స్ ప్రభుత్వంపై పైచేయి సాధించుకున్నామని, వారికి భరోసా కల్పిస్తూ గొప్పగా చెప్పుకునేవారని, ఇప్పుడు రెండున్నర దశాబ్దాలకు పైగా బస్తార్ అడవి బిడ్డలతో మమేకమైన మావోయిస్టులు ఆదివాసీల నమ్మకాన్ని పొంది ఉన్నారు. ఆదివాసీల నుండి మావోయిస్టులను దూరం చేయడానికి విరుగుడుగా భావించిన పోలీస్ ఉన్నతాధికారులు ముళ్ల ముళ్లతోనే తీయాలి.. వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలన్న నానుడిని చేతల్లో చూపిస్తున్నట్టుగా బస్తార్‌లో పరిస్థితులు కనపడుతున్నాయి.

# పేదింటి ఆడపిల్లల పెద్దన్న కేసిఆర్

**-ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



పేదింటి ఆడపిల్లల పెద్దన్న కేసీఆర్ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం ఇల్లందకుంట మండల పరిధిలోని రాచపల్లి, మల్లన్నపల్లి, చిన్నకోమటిపల్లి, గడ్డివానిపల్లి తదితర గ్రామాలలో కౌశిక్‌రెడ్డి పర్యటించి నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసాగా రూ.1,00,116 లను ఇస్తూ ఒక పెద్దన్నలాగా వ్యవహరిస్తున్నాడని, అంతేకాకుండా ఏ రాష్ట్రంలో లేని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. మనందరికి ఇన్ని మంచి పనులను చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికలలో గెలుపించుకొని మూడవసారి కూడా ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ని కూర్చుండబెట్టే బాధ్యత మనందరికి ఉందని అన్నారు. అనంతరం రాచపల్లి నుండి వంతడుపుల గ్రామాన్ని కలిపే బల్లకుంట రోడ్డును పరిశీలించి ఆ రోడ్డుకు ప్రస్తుతం మరమత్తులను చేయిస్తానని తాను ఎమ్మెల్యే అయ్యాక డాంబర్‌రోడ్డు నిర్మాణాన్ని చేపడతానని హామీ ఇచ్చారు. తాను హుజురాబాద్ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిషలు పనిచేస్తానని దానికి మీ అందరి సహాయ సహకారాలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ - కాంగ్రెస్ లో షురూ అయిన ప్రచార అస్త్రాలు....!!

మల్యాల, ప్రభాత వార్త:

ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే, ప్రధాన పార్టీలు ప్రచార పర్వానికి తెరలేపాయి. అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు కాంగ్రెస్ పార్టీ తమ ప్రచార రాస్త్రాలకు పదును పెట్టింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి, చొప్పదండి సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కారు గుర్తుకే మన ఓటు అనే నినాదంతో మల్యాల మండలంలో పలు ముఖ్య కూడళీలలో గులాబీ రంగు రౌండ్ ఫ్లేక్సీలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మరో అడుగు ముందు వేసికొండగట్టు అంజన్న ఆలయంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచార రథంకు పూజలు నిర్వహించి రంగంలో దింపారు. ఇప్పటికే బూత్ స్ధాయి నుండి ప్రచార అస్త్రాలను చేపట్టగా, ప్రచార పర్వం పై పోటీ పడుతున్నాయి.





# హుజూరాబాద్ వార్త



## బిజెపి నేత మురళి అకాల మరణం బాధాకరం

**- బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా ఎస్‌సి మోర్చా కార్యదర్శి, హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంనకు చెందిన పాక మురళి అకాల మరణం బాధకరమని కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ శనివారం తెలిపారు. మండల బిజెపి నాయకులతో కలిసి మురళి స్వగృహం నందు అతని పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మురళి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు బిజెపి తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గత కొద్ది సంవత్సరాలుగా బిజెపిలో పని చేసుకుంటూ బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నటువంటి పాక మురళి మరణం తీరని లోటు అన్నారు. అతని ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నారు.

## హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు కొత్తూరి సాగర్, లింగంపల్లి లింగారావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తూరి సాగర్ లింగంపల్లి లింగారావు టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం గూటికి చేరారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ సమక్షంలో జమ్మికుంట మున్సిపాలీటీ పరిధిలోని సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తూరి సాగర్, లింగంపల్లి లింగారావు కాంగ్రెస్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొత్తూరు సాగర్ లింగంపల్లి లింగారావుకు బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా కొత్తూరి సాగర్, లింగంపల్లి లింగారావు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, బల్మూరి వెంకట్ గెలుపుకోసం శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

మల్యాల, ప్రభాత వార్త:

గ్రామాలలో వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి తాము చేస్తున్న విస్తృతమైన సేవలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, తాము కోరుతున్న న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మల్యాల మండలం కేంద్రంలో ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఆశ వర్కర్లు బ్లాక్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద సామూహికంగా మానవహారం నిర్వహించి తమ నిరసనను తెలిపారు.

# భాజాపాకు రాజీనామా చేసిన సొమారపు సత్యనారాయణ

**- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటన- సొమారపు బాటలోనే మాజీ మేయర్, నియోజక వర్గ ముఖ్య నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీకి సొమారపు సత్యనారాయణ రాజీనామా చేసినట్లు ప్రకటిం చారు. ఈ మేరకు ఆయన శనివారం నాడు గోదావరిఖని శివాజీనగర్‌లోని కార్యాల యంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ఈ విషయం ప్రకటించారు. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో గత కొంత కాలంగా వ్యాపించిన ప్రచారానికి నేటితో తెరపడింది. రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ 2018లో జరిగిన ఎన్నికల తరువాత సంభవించిన రాజకీయ పరిణామాల ఫలితంగా ఆయన బిజెపి పార్టీలో చేరారు. ఆ తరువాత కొద్ది కాలానికే ఆయన పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమితులై సముచిత స్థానం కల్పించినప్పటికీ ఆ తరువాత ఆయన అధ్యక్ష పదవిలో స్వేచ్ఛగా సాగనివ్వకపోవడంతో కొద్ది కాలానికే ఆయన అధ్యక్ష పదవికి రాజీనామా చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తరువాత ఆయన రాజీనామాను కూడా ఆమోదించడంలో కూడా ఎనిమిది నెలల కాలయాపన జరిగింది. సొమారపు సత్యనారా యణకు ఈ నాలుగేళ్ల కాలంలో సాదా సీదాగా ఏమీ జరగలేదు. ఈ భాజాపా ప్రస్థానంలో ఆయనకు కొన్ని చిన్న చితక అవమానాలు కూడా ఎదురైనట్లు కార్యకర్తలు భావిస్తున్నారు. అలాగే ఈ మధ్య కాలంలో ఆయన మిత్రులు, బంధువులు, సన్నిహితులు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని సూచనలు, సలహాలు కూడా ఇచ్చారని, వారి సూచనల మేరకు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అభిమానుల సూచనల ప్రకారమే స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో మాజీ తొలి మహిళా మేయర్ జాలి రాజమణి, అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, ఎనిమిది మండల అధ్యక్షులు, మున్సిపల్ మాజీ కార్పొరేటర్లు వడ్లూరి రవి, కోదాటి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్లు, కొంత మంది సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గుడ్ మార్నింగ్ గోదావరిఖని కార్యక్రమంలో భాగంగా శనివారం రామగుండం కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కాంగ్రెస్‌పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మాయ మాటలతో మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. వీరి వెంట కార్పొరేటర్ ముస్తాఫా, బిసి సెల్ ప్రెసిడెంట్ గట్ల రమేష్, మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఉమా సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.



# 60లక్షల దోపిడీకి శ్రీకారం

**- మరో దోపిడీకి పన్నాగం**

**- పెద్దపల్లి బల్దియాలో మరో దోపిడీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి బల్దియాలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో 60లక్షల దోపిడీకి పాలక పక్షం యత్నించగా, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఫోరం ఈ తీర్మాణాన్ని ఆమోదించవద్దని సమావేశంలో వాదించారు. అయిన పాలక పక్షం ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకోగా, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ ఫక్షరం డిసెంట్ నోటీసు అందించి నిరసన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు డిసెంట్ నోటీస్ ద్వారాకలెక్టర్‌తోపాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిసెంట్ నోటీసు అందజేసి, 60లక్షల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. సమావేశ ఎజెండాలో 60లక్షలు ఒకే తీర్మాణం తీసుకున్న ఎక్స్‌టెన్షన్ ఆఫ్ వర్క్ ద్వారా కోటిన్నరకు పెంచుకునే అవకాశాలు ఉన్నాయని, వారు జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్లారు. పెద్దపల్లి మున్సిపల్‌లో మిషన్ భగీరథలో కాకుండా మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు సాధారణ నిధుల ద్వారా 60లక్షలు దొంగ బిల్లుల పేరిట పాలక వర్గం పన్నిన కుట్రను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఒత్తిడి మేరకు 60లక్షల అవినీతికి పాలక వర్గం తెరలేపిందని వారు అన్నారు. గతంలో బిఆర్‌ఎస్ కౌన్సిలర్ ఆరోపించినట్లు ప్రతి ఎజెండాల కోటి రూపాయల అవినీతి జరుగుతుందని ఆరోపణలకు వాస్తవ రూపమే ఈ 60లక్షల అంశమని వారన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జేబులు నింపేందుకే ప్రతి ఎజెండాలో ఒక అవినీతి కార్యక్రమం చేపట్టి మంద బలంతో ఆమోదించుకుంటున్నారని వారు ఆగ్రహం చెందారు. మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బాధ్యుడని, ప్రజలు దీనిని గమనించాలని వారు తెలిపారు. ఈ 60లక్షల దోపిడీలో కలెక్టర్ నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, వాస్తవాలు బయటకు తేవాలని వారు అన్నారు. మిషన్ భగీరథ ద్వారా పెద్దపల్లి పట్టణానికి మంజూరైన 50 కోట్ల రూపాయలు ఎటు పోయాయని వారు అన్నారు. వాస్తవంగా ఈ రోజు ఎజెండాలో పెట్టిన 60లక్షల పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌దేనని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అసమర్థత పాలన వలన పెద్దపల్లి పట్టణంలో పూర్తి కాలేదని వారు అన్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్టు అర్ధాంతరంగా పనులు మిగిల్చి వెళ్లిపోతే ఎమ్మెల్యే ఏం చేశాడని వారు అన్నారు. కాంగ్రెస్ సభ్యులు ప్రశ్నించగానే తత్తరపడ్డ పాలక వర్గం జనరల్ ఫండ్ కాకుండా 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపడుతామని పేర్కొనడం పాలక వర్గానికి సిగ్గు చేటని అన్నారు. అధికార పార్టీ తప్పుడు పనులకు ఉద్యోగులు జైలుకు పోయే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. డిసెంట్ ఎజెండా నోటీసులో కాంగ్రెస్ కౌన్సిలర్ ఫోరం పక్షాన నూనెల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, తాడూరి పుష్పకళా, శ్రీమాన్, నెత్తెట్ల స్వరూప కుమార్‌లు ఉన్నారు.

## జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలకు ఎంపికైన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కి చెందిన విద్యార్థులు కబడ్డీ అండర్ 14 విభాగంలో 8వ తరగతికి చెందిన జంగపల్లి సాహితి ప్రియ, పూరెళ్ల హన్విత, పి.హాసిని, ఎ.అక్షితలు, ఖోఖో అండర్ 14 విభాగంలో 8వ తరగతికి చెందిన జంగపల్లి సాహితి ప్రియ, పి.హాసినిలు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ జోనల్ స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ విజయ్, ఫిజికల్ డైరెక్టర్ వేల్పుల సురేందర్, గాయత్రి పాఠశాల కరస్పాండెంట్ అల్లెంకి రజని శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, పిఈటి నవీన్, రజియుద్దీన్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన జక్కుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువకులు జక్కుల వినయ్, గుండేటి మహేష్, జక్కుల భాస్కర్, పెంచాల రాము, పెంచాల ఆంజనేయులు, రాచకట్ల రమేష్, పూదరి అన్వేష్, జక్కుల శ్రీనివాస్‌ల తోపాటు యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సురేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిజెపిలో పెద్ద సంఖ్యలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి డబల్ ఇంజన్ బిజెపి సర్కార్‌తోనే సాధ్యమని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డివైడర్ మధ్యలో చెట్లు పెట్టి దాన్నే అభివృద్ధి అని చెప్పుకుంటున్నాడని, నియోజక వర్గంలో నియంత పాలన నడుస్తోందని తెలిపారు. పెద్దపల్లికి వస్తున్న మంత్రి కెటిఆర్‌ను అడ్డుకుంటామని, ఏ మొహం పెట్టుకొని పెద్దపల్లికి వస్తారని ప్రశ్నిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కందునూరి ప్రమోద్ రావు, లింగంపల్లి కరుణాకర్, శనిగొండ సంపత్‌చారి, సయ్యద్ ఫయాజ్, వైద తిరుపతి, గుమ్మడి లక్ష్మణ్, రేండ్ల వేణు, రాజశేఖర్ రెడ్డి, యాతం అనిల్ యాదవ్ తదితరులున్నారు.

## బహిరంగ సభలో ఎస్సీ వర్గీకరణపై మాట్లాడాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న బిజెపి పార్టీ బహిరంగ సభలో ఎస్సీ వర్గీకరణపై మాట్లాడాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కొండ్ర శంకర్, మాదిగ కోర్ కమిటీ సభ్యులు బెక్కెం రాజారాం డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తున్న ప్రధాని మోదీ దృష్టికి దీనిపై తీసుకెళ్లి, ఎస్సీ వర్గీకరణ జరిగే విధంగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, ఓబిసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్‌కు ఈ సందర్భంగా శనివారం వారు వినతి పత్రాన్ని సమర్పించారు. 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, 2014 నుంచి నేటి వరకు 3వేల రోజులు అయినప్పటికీ ఎస్సీ వర్గీకరణ విషయంపై కంప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం మాదిగ, మాదిగ ఉప కులాలను వంచనకు గురి చేస్తున్నారన్నారు. దీనిపై ప్రధాని మోదీకి వివరించి, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మండలానికి 336 గృహలక్ష్మి ఇండ్లు మంజూరు

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలానికి 336 ఇండ్లు మంజూరుచేస్తూ శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఉత్తర్వులు జారీ చేశారు.ఎండపల్లి మండలంలోని అంబారిపేటకు 37,చర్లపల్లికి 29, ఎండపల్లికి 35,గొడిశలపేటకు 24,గుల్లకోటకు 28,కొండాపూర్‌కు 32,కొత్త పేటకు 18,పడ్కల్‌కు 15,రాజారాంపెల్లికి 15,శానబండకు 5,సూరారంకు 20,మారేడుపల్లికి 11,ముంజంపెల్లికి 5,ఉండేడకు 10,పాతగూడూర్‌కు 52 ఇండ్లుగా మొత్తం 336 ఇండ్లు మంజూరు అయ్యాయి.స్వంత స్థలం నుండి ఆ స్థలంలో ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.గృహలక్ష్మి అర్హులకు రూ.3 లక్షలు చొప్పున అందించనుంది.

# మళ్లొకసారి ఆశీర్వదించండి .. మరింత అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని ర్యాలపల్లి గ్రామంలో మాదిగ సంఘ భవనానికి నాలుగు లక్షలు, మాల సంఘ భవనానికి నాలుగు లక్షలు, మహిళా సంఘ భవనానికి నాలుగు లక్షల ఆరవై వేల రూపాయల ప్రొసిడింగ్‌లను ర్యాలపల్లి గ్రామంలో ఆయా సంఘాల నాయకులకు అందజేశారు. గ్రామంలో మెండె లక్ష్మీనా రాయణ, పిట్టల రాములు రైతులు చనిపోగా వారికి రైతుబీమా ప్రొసిడింగును అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల రాములు కుటుంబానికి గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని కోరారు. నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదని పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నానని అన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా నేను అండగా నిలుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ర్యాలపల్లి ఎంపిటిసి అల్లు రాజిరెడ్డి, నాయకులుఅల్లు శేఖర్‌రెడ్డి, ఒదేలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటి భూ నిర్వాసితులకు 25 కోట్ల పరిహారం అందజేత

**- మోతే రిజర్వాయర్ కు బదులు కాలువల నిర్మాణంతో తొలిగిన ఇబ్బందులు**

**- 30 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండల పరిధిలోని నాగిరెడ్డిపూర్ గ్రామ రైతులకు ఓటి భూనిర్వాసితులకు 25 కోట్ల పరిహారం చెక్కులను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ శనివారం రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధిక నష్ట పరిహారం చొప్పదండి నియోజకవర్గంలోనే ఇప్పిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలు మోతే ప్రాజెక్టు నిర్మాణం చెపట్టాలని వెయ్యి కోట్ల రూపాయల ప్రతిపాదనలు చేశారని మోతె ప్రాజెక్టుతో 11 గ్రామాలు ముంపునకు గురయ్యే వని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి మోతె రిజర్వాయర్‌ను రద్దు చేసి 248 కోట్ల రూపాయలతో కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కాలువల నిర్మాణం ద్వారా



గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు.

# గర్జించిన గౌడన్నలు.. సర్వాయి పాపన్న గుట్టల జోలికొస్తే ఊరుకునేది లేదు

**-ఆర్డీవోకు వినతి పత్రం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



సర్వాయి పాపన్న గుట్టలను రక్షించుకునేందుకు గౌడ కులస్తులు కదం తొక్కారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో పలు మండలాల నుండి తరలివచ్చిన గౌడ కులస్తులు సైదాపూర్ రోడ్ నుండి ర్యాలీగా, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి నినాదాలు చేస్తూ చేరుకున్నారు. కొంత మంది బడా వ్యాపారులు సర్వాయి పాపన్న గుట్టలను గ్రానేట్ క్వారీల కోసం కొంత మంది నేతలతో, అధికారులతో కుమ్మక్కై గుట్టలను తొలగిస్తున్నారని గౌడ కులస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. గీతా కార్మిక సంఘం అక్రమాలను చూస్తు ఊరుకోదని, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని గౌడ కులస్తులు హెచ్చరించారు. తొలుత సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులు అర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మార్వో క్కు వినతి పత్రం అందజేసారు. గీతా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజన నాయకుడైన సర్వాయి పాపన్న ఆనవాలును లేకుండా చేసేందుకే గ్రానేట్ మాఫియా చూస్తున్నాదని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని, సర్వాయి పాపన్న గుట్టల రక్షణ కోసం కృషి చేయాలన్నారు. రజకార్లకు వ్యతిరేకంగా ఈ గుట్టలను కేంద్రంగా చేసుకుని సర్వాయి పాపన్న ప్రజల కోసం ఉద్యమాలు చేసాడని ఆ గుట్టలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇప్పటికే సర్వాయి పాపన్న గుట్టలను గ్రానేట్ మాఫియా తొలుచడం ఆపివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని గీతా కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీతా కార్మిక రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మేడబోని బుచ్చయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కలర్ సత్తయ్యగౌడ్, న్యాయవాది ముక్కెర రాజు గౌడ్, కోల లక్ష్మణ్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ఎంఐఎంల దిష్టి బొమ్మ దగ్ధం..

వీణవంక, ప్రభాత వార్త:



కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పార్టీ కార్యాలయం, ఇంటి వద్ద గత రెండు రోజుల క్రితం ఎంఐఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి ఆయనకు వ్యతిరేఖంగా నినాదాలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ శనివారం మండల బిజెపి అధ్యక్షుడు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ, ఎంఐఎం దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నేతలు నరేష్, రాజు, యువ మోర్చా అధ్యక్షుడు గోపి, మండల నాయకులు రాజారం గౌడ్, ఎల్లాగౌడ్, వీరాస్వామి, గాజుల మ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన విప్ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పత్రికా విలేకరి భూపతి సంతోష్ మాతృమూర్తి భూపతి రాజేశ్వరి శనివారం మృతి చెంద గా విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మృతురాలి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, 30వ వార్డు కౌన్సిలర్ రావికంటి రాజ్ కుమార్, పలు వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కోనేరుపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోనేరుపల్లిలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి చిలుక రవీందర్ హజరై మాట్లాడారు. కులమత వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలపురి తులసమ్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపల్ సింగ్, ఎఎస్సై రాజయ్య, వైద్య సిబ్బంది వార్డు సభ్యులు అంబేద్కర్ సంఘం నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గురుకుల విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి తెలిపారు. ఈమేరకు జిల్లాలోని మానకొండూర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ పోటీలలో తమ గురుకుల కళాశాల విద్యార్థులు పాల్గొనిజిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు తూముల నేహ, సిరిచందన, ఐశ్వర్య, దీపిక, శ్రీవర్షిణి, స్నేహిత, సాత్విక, జాహ్నవిలు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అక్టోబర్ 1,2 తేదిలలో నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటున్నట్లు తెలిపారు. పిఇటిలు, కె. శారద, యశోద లను ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే సతీమణి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకెదీవేన ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వెదురుగట్ట గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త రాజు అనారోగ్యంతో మృతి చెందగా తనవంతుగా పదిహేనువేల రూపాయల నగదు సహాయంతోపాటు బియ్యాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు చేస్తామని పిల్లల భవిష్యత్తు, చదువు బాధ్యతలను స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోపలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా చేయడమే బిఆర్ఎస్ లక్ష్యం

- నియోజక వర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేది మేమే
- విమర్శ, ఆత్మ విమర్శలతో సాగిన సభ
- ఏకగ్రీవంగా అభ్యర్థిని గెలిపించుకుంటామని బిఆర్ఎస్ శ్రేణుల శపథం





*వేములవాడ, ప్రభాతవార్త.*

మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేసుకోవాలని, వేములవాడ నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే రమేష్ బాబు అన్నారు. ప్రతిపక్షాలకు ఇక్కడ చోటు లేదని, గత కొన్ని సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నామని, నియోజక వర్గ ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. నాకు పదవీ లేకున్నా నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని అన్నారు. సవాలు ఎదురైనప్పుడు దీటైన జవాబు చెప్పే వారే అసలై సిఫాయి అని చెప్పారు. మన పార్టీలో ఉన్న కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ ఎంతో నిబద్ధతతో పని చేస్తారని, ఇప్పుడు కూడా కష్టపడి పిన చేసి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావును గెలిపించుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో కొన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యంగా ముంపు గ్రామాల సమస్యలు, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, కొనరావుపేటలో 4 బ్రిడ్జీలు, రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసే విధంగా పని చేద్దామని అన్నారు. వేములవాడ నియోజక వర్గం క్రమశిక్షణతో కూడిన బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేసామని, రాబోయే కాలంలో కూడా సేవ చేస్తామని మాట్లాడారు. బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు వేములవాడ పెట్టింది పేరని అన్నారు. శాసన సభ్యుని కంట్రోల్ ఉన్న నియోజక వర్గాల్లో వేములవాడ నియోజక వర్గం మొదటి జాబితాలో ఉందని తెలిపారు. అభ్యర్థుల ప్రకటనలో మొదట ప్రస్తావించిందని, మన ఎమ్మెల్యే రమేష్ పేరునే అని కొనియాడారు. గత 60 సంవత్సరాల నుంచి చెన్నమనేని కుటుంబం మీ అందరితో మమేకమై ఉందని అన్నారు. ఇంత కాలం ప్రజా సేవలో కొనసాగడం మామూలు విషయం కాదని అన్నారు. అనివార్య కారణాల వల్ల ఇప్పుడు మార్పు జరగడం భావోద్వేగాలు ఉండటం సహజమేనని, ఎమ్మెల్యే రమేషబాబ్ సూచనలు, సలహాలతో నియోజక వర్గాన్ని ముందుకు తీసుకు వెళ్తానని తెలిపారు. మనందరిది బిఆర్ఎస్ కుటుంబం అని, సమష్టిగా అందరి సలహాలను తీసుకుంటానని, ఇందులో మొదటి, రెండవ ప్రాధాన్యతలు ఉండవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు కెసిఆర్ అవసరం ఉందని, అందువల్లే మూడవ సారి సిఎంగా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందరినీ కలుపుకొని సమన్వయంతో పని చేస్తానని మాట్లాడారు. గ్రూప్ రాజకీయాలని ప్రోత్సహించడం చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు, పార్టీ అధ్యక్షులు సత్తి రెడ్డి, గడీల ప్రసాద్, కమలాకర్, ఎల్లయ్య, రవి, దేవయ్య, పుల్కం రాజు, ఎంపిపిలు రేవతి, స్వరూప, లావణ్య, చంద్రయ్య గౌడ్, వజ్రవ్వ, జడ్పిటిసిలు భూమయ్య, మ్యాకల రవి, ఫ్యాక్స్ చైర్మన్లు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు గంగారం, పొన్నాల శ్రీనివాస్, దేవారాజం, చరణ్ రావు, నామాల ఉమా, లక్ష్మీరాజ o, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు బంధు సమితి అధ్యక్షులు, మండల పార్టీ కమిటీ మెంబర్స్, అనుబంధ సంఘాల మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులటున్నారు.

# వేములవాడ వార్త

## సాదాసీదాగా మున్సిపల్ సాధారణ సమావేశం

*వేములవాడ, ప్రభాతవార్త.*




వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఉదయం 10గంటలకు ప్రారంభమైన సమావేశంలో మొదటగా ఎజెండాకు సంబంధించిన అంశాలను కౌన్సెల్ సభ్యులకు వివరించారు. 19లక్షల 80వేల రూపాయలతో మూల వాగులో సద్దుల బతుకమ్మ పండుగకు చేయబోయే ఏర్పాట్లపై చర్చించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకు వచ్చి పట్టణంలో సిసి రోడ్లు, గడప గడపకు మౌళిక వసతులు కల్పించే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన సమావేశంలో ఎజెండాకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష్ కుమార్, ఏఈలు నరసింహా స్వామి, నర్మద, పాలక వర్గ సభ్యులు, కో ఆప్సన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఆరుగురి జీవితాలకు వెలుగులు ప్రసాదించిన అవయవ దాత గిరి ప్రసాద్ కు జోహార్లు

*ఓదెల, ప్రభాత వార్త:*





ఓదెల మండల కేంద్రానికి చెందిన కొండ్ర గిరి ప్రసాద్ జమ్మికుంటలో తాపీ మేస్త్రీ పని చేస్తున్నారు. గిరి ప్రసాద్ నడుస్తుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైనా చికిత్స కోసం ఎంజీఎం హస్పటల్ కు తరలించి అక్కడి నుండి సోమాజిగూడ యశోద హస్పటల్ కు తరలించారు. హస్పటల్ వెంటిలేషన్ లో చికిత్స పొందుతున్న గిరి ప్రసాద్ బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు నిర్ధారించగా విషయం తెలుసుకున్న జీవన్ దాన్ బృందం కుటుంబ సభ్యులకు అవయవ దానంపై తండ్రి కొండ్ర పాపారావు, భార్య తిరుపతమ్మ కు ఇతర కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు స్పందించడంతో 2 కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం, 2 కార్నియాలు దానం చేసి, ఆరుగురు బాధితుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన భార్య తిరుపతమ్మ, తల్లి లక్ష్మి, తండ్రి పాపారావుకు, బంధుమిత్రులకు, ప్రోత్సాహించిన జీవన్ దాన్ బృందానికి సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మెరుగు భీష్మాచారి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గిరి ప్రసాద్ అంత్యక్రియలు సొంత గ్రామం ఓదెలలో నిర్వహించారు. గిరి ప్రసాద్ పార్థీవ దేహానికి పలువురు నాయకులు, స్నేహితులు, బంధుమిత్రులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గిరి ప్రసాద్‌కి ఆరు సంవత్సరాల కూతురు నిప్పంటించగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం

*వేములవాడ, ప్రభాతవార్త.*



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఇల్లు, పార్టీ కార్యాలయంపై దాడికి యత్నించిన ఎంఐఎం దిష్టిబొమ్మను శనివారం బిజెపి పట్టణ, రూరల్ శాఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు మాట్లాడుతూ పండుగ పేరిట ఎంఐఎం పార్టీ జరిపే చర్యలపై పోలీసు నిఘా లేకపోవడం బాధాకరమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలు బొమ్మగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వేములవాడ రూరల్, మండలం అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు పిన్నింటి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన పరికిపండ్ల నరహరి...

*జమ్మికుంట, ప్రభాత వార్త:*




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శాలవాడకు చెందిన మాజీ ఆప్కో డైరెక్టర్ దాసరి మల్లయ్య ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను శనివారం మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుణసాగర్, ఇంగిలే రామారావు, పాషా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీడీవో దివ్యదర్శన్‌రావుకు వీడ్కోలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు విధులు నిర్వహించి ఇటీవల కరీంనగర్ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావుకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేసి, వారు మండలానికి చేసిన సేవలపై పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## ఘనంగా ముందస్తు గాంధీ జయంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు గాంధీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మగాంధీ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప మహానీయుడని కొనియాడారు. గాంధీజీ నమ్మిన ఆదర్శాలు, సిద్ధంతాలను విద్యార్థులు అలవర్చుకుని వారి అడుగుజాడల్లో నడువాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మపురి, సీనియర్ అధ్యాపకులు కృష్ణమూర్తి, అధ్యాపకులు వాణి, శ్రావణ్‌కుమార్, అంజనేయులు, మనోహార్, శ్రీనివాస్, విజయ్, మహేష్, రాజేష్, శిరీష, శైలజ, ఉమారాణిలతో పాటు విద్యార్థీని, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# మహిళలకు సముచిత స్థానం బిజెపితోనే సాధ్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

*ముత్తారం, ప్రభాతవార్త.*

మహిళలకు సముచిత స్థానం కల్పించడం బిజెపితోనే సాధ్యమయిందని, ఒక చారిత్రాత్మక నిర్ణయంతో చట్ట సభల్లో 33శాతం మహిళా బిల్లును ప్రవేశ పెట్టి ప్రపంచానికి భారత దేశాన్ని మార్గదర్శకంగా ప్రధాని మోడీ నిలిపారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సుమారు 60 మంది మహిళలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలోచేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన బిజెపి పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడవారికి రిజర్వేషన్ కల్పించి, మహిళా శక్తిని దేశానికి తెలియజేసేలా ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు చెందిన బిజెపి ప్రభుత్వం కేంద్రంలో కృషి చేస్తే, ఇక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం వారి కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే చెందేలా పథకాలను తయారు చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణలో, మంథనిలో



అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బిజెపి గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్, ఇన్‌ఛార్జి బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, కెక్కర్ల మహేష్, చందా రాజేశం, ఎల్లంకి సత్యనారాయణ, కోరబోయిన మల్లికార్జున్, మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి తదితరులున్నారు.

# రాజీనామా యోచనలో కందుల సంధ్యారాణి

### బిఆర్ఎస్‌కు మహిళా నేత షాక్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం నియోజక వర్గంలో పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ఆ పార్టీకి రాజీనామా చేయడానికి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా అభ్యర్థిగా తనకు రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం కల్పించాలని గత కొంత కాలంగా ఆమె పార్టీ అధిష్టానాన్ని కోరుతూ వస్తుంది. ఇటీవల జరిగిన ఆశా వాహుల ఐక్యతలో ఆమె కూడా ఒక సభ్యురాలిగా కొనసాగారు. ప్రస్తుత ఎమ్మెల్యే చందర్‌ను వ్యతిరేకిస్తున్న సంధ్యారాణి టిక్కెట్ వస్తుందని ఆశించినట్లు నమ్మకంతో చెప్పింది. బిఆర్ఎస్ పార్టీలో మహిళకు ప్రాతినిధ్యం లేదని, తాను నిరాశ పడ్డట్లు, అయినప్పటికీ ప్రజల సూచనలు, సలహాలతో స్వంతంత్ర అభ్యర్థిగా రామగుండం ఎన్నిక బరిలో నిలుస్తానని ప్రకటించారు. మహిళా నాయకురాలిగా గ్రామ స్థాయి సర్పంచ్ నుంచి ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిగా రెండు దశాబ్దాలు అనుభవం ఉందని, తనను ఈ ప్రాంత మహిళా సోదరీమణులు ఆశీం ్వదిస్తున్నారని, కార్మిక సోదరులు సైతం తనను ప్రోత్సహిస్తున్నారని, తప్పక ఈ సారి పోటీలో ఉంటానని, విజ యం సాధిస్తానని వార్త విలేఖరికి తెలిపారు. ఇది ఇలా ఉండగా, శనివ ారం నాడు బిజెపి నాయకుడు సో



మారపు సత్యనారాయణ ఆ పార్టీకి రాజీనామా చేయగా, రామగుండం నుంచి మరో మహిళా అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధం కావడంతో రాజీనామాల పర్వం చర్చనీయాంశంగా కొనసాగుతుంది. ఎన్నికల్లో స్వతంత్రుల సమరం కూడా నిలబడే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతుంది.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి

### మల్లారెడ్డిపేటలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం శనివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్గిస్తున్నాయని రానున్న ఎన్నికలలో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలలో ముఖ్యంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ప్రతీనెల రూ. 2500 నగదు వారి ఖాతాలలో జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ బస్సు ప్రయాణం చేయతల్సిన ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. రైతు భరోసా పేరిట రైతులకు ప్రతీ ఏటా ఎకరానికి రూ. 15వేలు పెట్టుబడి కింద సహాయమందిస్తామన్నారు. కౌలు రైతులకు రూ. 12వేలు అందిస్తామని, వారికి బోనసుగా రూ, 500 చెల్లిస్తామని వివరించారు. గృహజ్యోతి పేరిట ప్రతీ ఇంటికి 200 యునిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తామని, అర్హులైన పేదవారికి సొంత ఇంట్ల నిర్మించుకోవడానికి రూ. 5లక్షలు, విద్యార్థులు చదువుకోవడానికి ఫీజు రియంబర్స్ మెంట్, వృద్ధులకు చేయూత పేరిట రూ. 4వేల పెన్షన్ అందిస్తామని గడపగడపకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, బ్లాక్ కమిటీ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్‌గౌస్, మల్లారెడ్డిపేట గ్రామశాఖ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి,నాయకులు అంజిరెడ్డి, రాజాగౌడ్, రాజిరెడ్డి, బాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్, ఒరుగంటి నర్సింలు, మేడ భాస్కర్, లచ్చయ్య, విఠల్‌గౌడ్, మహేందర్, అప్సర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జీవన్మృతుడి అవయవ దానం..

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జీవన్మృతుడి అవయవ దానం చేసి అయిదుగురి జీవితాల్లో వెలుగులు నింపారు. పెద్దపల్లి జిల్లా ఓదెల ఎస్‌సి కాలనీకి చెందిన కొండ్ర గిరి ప్రసాద్ (38) కొన్నేళ్ళుగా కుటుంబంతో కలిసి జమ్మికుంటలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నారు. ఈనెల 26న ఉదయం నడక సమయంలో ఒక్కసారిగా కిందపడి పోయారు. మూడు రోజులు అత్యవసర విభాగంలో చికిత్స అందించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ అయినట్లు ఈనెల 28న నిర్ధారించారు. విషయం తెలుసుకున్న జీవన్దాన్ వైద్య బృందం గిరి ప్రసాద్ తండ్రి పాపారావు, భార్య తిరుపతమ్మ, ఇతర కుటుంబ సభ్యులకు అవయవ దానంపై అవగాహన కల్పించింది.



వారు అంగీకరించడంతో మూత్రపిండం, కాలేయం, ఊపిరితిత్తులు సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు శస్త్ర చికిత్స ద్వారా అమర్చారు. రెండు కంటి కార్నియాలను సేకరించి చూపు లేని వారికి అమర్చినట్లు జీవనాన్ ఇంచార్జ్ స్వర్ణ లత చెప్పారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

*జూలపల్లి,ప్రభాతవార్త :*



ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరం ఏర్పాటు,ఈ మేరకు శనివారం రోజున కుమ్మరికుంట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జూలపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి రోగులను పరీక్షించి వైద్యసేవలు అందించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాలలో నీటి నిల్వల లేకుండా చూసుకోవాలని లేకుంటే దోమలు విజృంభించి విషజ్వరాలు వ్యాప్తిస్తాయని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంజలిదర్‌రావు,ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో సమానత్వం పాటించాలి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



గ్రామాల్లో కులాలపై వివక్ష చూపిస్తే చట్టం ప్రకారం చర్యలు తప్పవని ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణ అన్నారు. శనివారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్సీ కాలనీలో తిరిగి ఎవరైనా వివక్ష చూపిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అందరు కలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుండె కావేరి భూమేష్,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఆర్ఐ శైలజలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కార్యాలయం, ఇంటిపై ఎంఐఎం అల్లరి మూకలు దాడిచేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో ఎంఐఎం దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. ఎంఐఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మునుముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్, నాయకులు పత్తి స్వామిరాజ్, రాజిరెడ్డి, పర్శగౌడ్, మహేష్‌యాదవ్, విగ్నేష్, కోడె రమేష్, రాజు, బాలరాజు, రాకేష్, ప్రశాంతరావు, నరేష్, దుర్గేష్‌యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపికపై అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లిజిల్లా పరిధిలోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో ప్రభుత్వ పథకాలైన దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి, మైనార్టీ బంధు పథకాల్లో లబ్దిదారులను ఏవిధంగా గుర్తించటం జరిగిందో తెలియజేస్తూ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు శనివారం జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వ పథకాలకు అర్హులను అధికారులు గుర్తించి మండల అభివృద్ధి అధికారుల ద్వారా లబ్దిదారులను విచారణ చేసి తుది జాబితా ప్రకారం జిల్లా అధికారులు అర్హులను గుర్తించి వారికి మాత్రమే ఈపథకం అమలు చేయాలన్నారు. కాని లబ్దిదారుల జాబితాలో అనర్హులైన వారిని కూడ పథకాలు అందించినట్లు మా దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలు ఏవిధంగా అధికారులు గుర్తించారో పూర్తి సమాచారం తెలుపుతూ జిల్లా అధికారులతో వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు.





## బిజెపిలో చేరిన భట్టుపల్లి గ్రామ యువకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం భట్టుపల్లి గ్రామ అధికారపార్టీ అధ్యక్షుడు గొట్టం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాదాపు 50మంది యువకులు శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. పార్టీ కార్యాలయంలో వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ రోజురోజుకు మంథని నియోజకవర్గంలో పుంజుకుంటుందని ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మనుగడ లేకుండా పోయిందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని దీనికి నిదర్శనం బిజెపిలో చేరుతున్న చేరికలే అన్నారు. మంథని నియోజకవర్గంలో 40సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, 10 సంవత్సరాల పాలించిన బిఆర్ఎస్ పార్టీలు మంథని ప్రాంతానికి చేసింది ఏమిలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు,నాయకులు పంచుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు వారికి తగినవిధంగా



బుద్ధిచెపుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణఅధ్యక్షుడు బూడిద తిరుపతి, నాయకులు కొరబోయిన మల్లికార్జున్‌పటేల్, రేపాక శంకర్, మహేందర్‌రెడ్డి, సమ్మయ్య, అమరే ఒదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముత్యం రాజయ్య(50)కు తీవ్ర గాయా లయ్యాయి.వృత్తిలో భాగంగా ఈత చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా మోకు జారి చెట్టు పైనుండి పడడంతో తీవ్రగాయాలయ్యాయి.ఈ సంఘటన గమనించిన స్థానికులు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం ఆర్జీ3 పరిధిలోని ఓసీపీ2 బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టర్ డి.తిరుపతి తన వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ పరికరాలు హెల్మెట్,సేఫ్టీ జాకెట్,షూష్,మరియు చెమ్మాసు తదితర పరికరాలు అందజేశారు.పనివేళల్లో కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండడానికి,రక్షణ మరియు సేఫ్టీ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని కాంట్రాక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ వెంకన్న,సూపర్‌వైజర్ నాడెం శ్రీనివాస్,సెక్షన్ నాయకులు ఆర్.రాజేశం,పి.భూమయ్య,ఏ.రాజేశం,పి.శ్రీనివాస్,బి.కుమార్ కార్మికులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకమండలి తీర్మాణం చేసినట్లు మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్ట శైలజ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథని మున్సిపల్ కార్యాలం దక్షిణ బాగం ప్రహరిగోడ నిర్మాణం కోసం అదేవిధంగా బోయినిపేటలోని పాత గెస్ట్‌హౌజ్‌ను అనుకునిఉన్న ప్రభుత్వ స్థలంను గొల్లగూడెం యాదవ సంఘానికి కేటాయించుటకు పరిపాలన ఆమోదం చేసినట్లు ఆమె తెలిపారు.అదేవిధంగా డంప్‌యార్డు వద్ద ఇనుప రేకులతో ప్రహారిగోడ నిర్మాణంచేయటంతో పాటు పలు అభివృద్ధి పనులకు తీర్మాణం చేసినట్లు ఆమె తెలిపారు.అనంతరం



స్వచ్ఛత ఈసేవ కార్యక్రమంలో బాగంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సతీష్,వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు

మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్ ముత్తారం మండల బిఆర్ఎస్ మాజీ ప్రధానకార్యదర్శి చొప్పరి సమ్మయ్య ముదిరాజ్ శనివారం బిజెపి ఎమ్మెల్యే ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సూచనల మేరకు జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సమ్మయ్య బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి బిఆర్ఎస్ లో పనిచేసినను తనకు తగిన విధంగా గుర్తింపు లేదన్నారు. బిఆర్ఎస్‌లో ఉద్యమకారులకు విలువలేదని అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ సామాజిక వర్గానికి తీరని అన్యాయం



చేసిందన్నారు. మంథని ఎమ్మెల్యేగా సునీల్‌రెడ్డి గెలుపుకోసం తాను కృషిచేస్తానన్నారు.

## అంజన్న సన్నిధీలో అంగన్‌వాడీ సిబ్బంది పోర్లు దండాలు

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ డిమాండ్ల సాధనకై చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మల్యాల మండలం అంగన్‌వాడీ సిబ్బంది శనివారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. నిరవధిక సమ్మె 20వ రోజు చేరిన సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పొర్లు దండాలు చేపట్టి అనంతరం స్వామివారి సన్నిధీలో ముడుపులు కట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించే విధంగా ఆంజనేయ స్వామి కరుణించాలని వారు ఈ సంధ్బంగా స్వామివారిని వేడుకున్నారు.

## విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భోధించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే సులభ విధానంతో విద్యను బోధించాలని ఎంఈవో కవిత అన్నారు. శనివారం మండల వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ వర్క్ షీట్స్ తొలిమెట్టు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎలాగో స్వచ్ఛత ఈ సేవతోపాటు 11 అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో షేక్ అజీమ్,ప్రధానోపాధ్యాయులు దేవేందర్‌రావు,నరేంద్రచారి,సదయ్య,బొల్లం ప్రవీణ్,సంతోష్ రెడ్డి,చంద్రమౌళి,సిఆర్పి లక్ష్మీనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌పై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలి

**- సెక్టార్ పరిధిలో స్వేచ్ఛగా, ప్రశాంత వాతవరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బాధ్యత సెక్టార్ ఆఫీసర్‌లదే**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**







**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతోనే మోడల్ కోడ్ ఆప్ కండక్టు అమల్లోకి రానున్నందున ఇప్పటినుంచే ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వివిటి, ఎంసీఎంసీ బృందాలు ఎంపిపీపై అవగాహన పూర్తి స్తాయిలో పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి బాధ్యులకు సూచించారు. శనివారం ఐడిఓసి ప్రజావాణి హల్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ ఆఫీసర్‌లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లఉ, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వివిటి, విఎస్‌టి, ఎంసిఎంసీ బృందాల సభ్యులకు ఎన్నికల విధులపై మాస్టర్ ట్రైనర్‌లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన వెంటనే మోడల్ కోడ్ ఆప్ కండక్ట్‌ను పాటించడం, అమలు చేయడం ఉద్యోగుల బాద్యత అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతవరణంలో, పారదర్శకంగా జరిగేలా ఉండేందుకు వంద శాతం న్యూట్రాలిటి పాటించాలని చెప్పారు. మోడల్ కోడ్ ఆప్ కండక్ట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండి షెడ్యూల్ విడుదలైన వెంటనే బృందాలు తమ పనిని ప్రారంబించాలన్నారు. దీనికి సంబందించిన మెటీరియల్‌ను కూడ అందరికి పంపిణీ చేస్తామని తెలిపారు. షెడ్యూల్ వచ్చిన వెంటనే తమ కార్యకలాపాలకు సంబందించి రిపోర్ట్‌ను ఎప్పటికప్పుడు బృందాలు పంపించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సంబందించి రాజకీయ పార్టీలు సువిద ఆప్ ద్వారా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. షెడ్యూల్ వచ్చిన 24 గంటలలోగా ప్రభుత్వ స్థలాలు, భవనాలపై ఉన్న రాజకీయ పార్టీల గుర్తులు, పోస్టర్‌లు, వాల్ రైటింగ్, బ్యానర్‌లను తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సెక్టార్ పరిధిలో మోడల్ కోడ్ ఆప్ కండక్ట్ నిక్కచ్చిగా అమలయ్యేలా ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతవరణంలో పారదర్శకంగా జరిగేలా చూడడంలో సెక్టార్ ఆపీసర్‌లు కీలకంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు.

**ఎన్నికల క్రతువును పారదర్శకంగా అధికారులు నిర్వహించాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య బారత దేశమని ఇక్కడ ఎన్నికల క్రతువును పారదర్శకంగా నిర్వహిస్తారన్న నమ్మకం అధికారులకు ఉందని దీనిని బాద్యతతో ముందుకు తీసుకువెళ్ళాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే అన్ని బృందాల సభ్యులకు తమ విధులు బాద్యతలు మోడల్ కూడ కండక్టు గురించి వాటిలో వచ్చే అంశాల గురించి సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. అలర్ట్‌గా ఉండి షెడ్యూల్ రాగానే ఎన్నికలు సజావుగా జరిగేందుకు వెంటనే తమన పనిని అధికారులు ప్రారంబించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు ఎన్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓలు ఆనంద్ కుమార్, మధుసూదన్, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# రాణా దివాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 3వ తేదీన మంగళవారం నిర్వహించే రాణా దివాస్ కార్యక్రమాన్ని చందుర్తి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసు శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతి వృత్తంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని, ప్రజల నుంచి స్వయంగా విన్నపాలు స్వీకరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం కోసం చేపట్టిన రాణా దివాస్ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 3న మంగళవారం రోజున చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి అందుబాటులో ఉండి, మండల ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను, గ్రామాల్లో నెలకొన్న శాంతి భద్రతల సమస్యలను చట్టపరంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలు, ఫిర్యాదులను తమ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు.

# ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష సమావేశం



**రామగిరి-ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తికి, రవాణా కు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలను చేపట్టాలని ఆర్జీ3 జీఎం ఎన్. సుధాకర్ రావు అన్నారు. శనివారం వారి కార్యాలయంలో సమావేశ మందిరంలో ఆర్జీ3 ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారి వర్షాల వలన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు, రవాణా లో కొంత వెనుకబడ్డామని, ఈ అక్టోబర్ మాసంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, వర్షాల కారణంగా ఉపరితల గనులలో నిలిచిన నీటిని పంపుల ద్వారా వెంటనే బయటకు పంపడానికి తగిన ఏర్పాట్లను చేసుకోవాలని, అందరం కలిసి కట్టుగా పనిచేసి రక్షణతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు





**- సమస్యత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అదేశించారు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పి దిశ నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమస్యత్మక పోలింగ్ ప్రాంతాలపై ప్రత్యేక నిఘ ఉంచాలని అన్నారు. ఎన్నికల దృష్ట్య సోషల్ మీడియా మీద ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. తరుచు క్షేత్ర స్ధాయిలో గ్రామలు పర్యటిస్తూ ప్రజలకు ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యుల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల నియమావళికి లోబడి పని చేయాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల డ్యూటి చేస్తున్నటువంటి అధికారలు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాలపై ఎన్నికల బందోబస్తు ఎన్నికల ప్రవర్తన నియమావళి సిబ్బంది మోహరింపు కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అంశలపె అవగాహన కల్గియిండాలని అన్నారు. ఎన్నికల నియమవళి పట్ట ఎటువంటి అవగాహన రాహిత్యం లేకుండా వారికి గల పలు సందేహాలు నివృత్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమస్యత్మక ప్రాంతలపై ప్రత్యేక దృష్టి సారించాలని గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టిస్ అమలు చేయాలన్నారు. కేసులలో నిందుతులను, కంమ్యునల్ ఆపెండర్స్, గోడవలు సృష్టించే వారిని లా అండ్ అర్డర్ సమస్య కల్గించే వాని గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. ఎన్‌బిడబ్ల్యూ మిగిలిన వారిని కూడా గుర్తించి బైండవర్ చేయాలని అదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పిలు ఉదయ్ రెడ్డి నాగేంద్ర చారి, రవికుమార్, సిఐలు ఉపేందర్, సదన్ కుమార్, కరుణాకర్, కృష్ణకుమార్, రవీందర్, అనిల్ కుమార్, ఆర్ఐ యాదగిరి ఎస్ఐలు అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 88శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సెప్టెంబర్ నెలలో 88శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ తెలిపారు. శనివారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సెప్టెంబర్ మాసపు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు, ఓబి వెలికి తీత, రవాణా వివరాలను తెలియజేశారు. సెప్టెంబర్ నెలలో 6,30,000 టన్నులకు గాను 5,53,149 టన్నులతో 88శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఉత్పత్తి లక్ష్యాలలో 41,45,300 టన్నులకు గాను 37,49,292 టన్నులతో 90శాతంగా బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం చెప్పారు. అలాగే వర్షాల వల్ల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడటం వల్ల అనుకున్న ఉత్పత్తిని సాధించలేకపోయమని, రాబోయే రోజుల్లో లక్ష్యాలకు అనుగుణంగా ఉత్పత్తి సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు జిఎం ఎల్ వి. సూర్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీ కృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దీనికి మనమంతా శ్రమదానం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ పిలుపునిచ్చారు. శనివారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సఖీ కేంద్రం, పెద్దపల్లి జిల్లా సపోర్టు ఏజెన్సీ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీ స్వచ్ఛతా సేవా గార్బేజ్ ఫ్రీ ఇండియా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ ఉదయం 10గంటల నుంచి పరిసరాల పరిశుభ్రత కోసం గంట శ్రమదానం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్, పెద్దపల్లి జిల్లా సఖీ కేంద్రం సెంటర్ అడ్మిన్ డి. స్వప్న, స్టాఫ్ సౌజన్య, కె. శ్రీనివాస్, కె. అశ్రిత, కె. శ్వేత పాల్గొన్నారు.

# అక్టోబర్ 1 లోపు స్పౌజ్ దరఖాస్తులు తమ ఆప్షన్స్ ప్రింట్ అవుట్ కాపీని సమర్పించాలి

**- డిఈవో మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అక్టోబర్ 1లోపు స్పౌజ్ దరఖాస్తులు తమ ఆప్షన్స్ ప్రింట్ అవుట్ కాపీని సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా స్పెషల్ క్యాటగిరి స్పౌజ్ పాయింట్స్ వాడుకుంటున్న ఉపాధ్యాయులు వెబ్ ఆప్షన్స్ పెట్టేటప్పుడు, తమ స్పౌజ్ పని చేస్తున్న పాఠశాల, తమ స్పౌజ్ పని చేస్తున్న మండలం, తరువాత పక్క మండలం ఇదే వరుస క్రమంలో వెబ్ ఆప్షన్స్‌ను పెట్టాలని, అలా పెట్టిన ఆప్షన్స ప్రింట్ అవుట్ కాపీని అక్టోబర్ 1న ఉదయం 10గంటల లోగాజిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆదేశాలను విస్మరించి, ఇష్టానుసారంగా ఆప్షన్స్ ఇచ్చినటువంటి ఉపాధ్యాయుల విషయంలో విద్యా శాఖ కఠినంగా వ్యవహరిస్తూ స్పౌజ్ ప్రాధాన్యత పాయింట్లు తొలగించడంతోపాటు ఉపాధ్యాయులపై సిసిఎఓ రూల్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి పేర్కొన్నారు.